నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
6 ఫిబ్రవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# బక్కచిక్కుతున్న చేనేత కార్మికులు

- అందని ప్రభుత్వ ఆసరా
- నేతన్నపై ప్రభుత్వం చిన్నచూపు
- నెరవేరని షోరూమ్‌ల ఏర్పాటు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా చేనేత కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుంది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత పరిశ్రమ ఉంది. ఈ పరిశ్రమపై నియోజకవర్గంలో ఎంతో మంది చేనేత కార్మికులు ఆధారపడి ఉన్నప్పటికి చేనేత సహకార సంఘాలతో పనిచేస్తున్న చేనేత కార్మికులకు ఎల్లవేలలా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో చేనేత సహకార సంఘాలు సమైక్య (ఆప్కో) ఏర్పడింది. రైతులకు ఇస్తున్నట్లుగా చేనేత కార్మికులకు ఇవ్వడం లేదని, చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికులకు పని కల్పించడంతో ప్రభుత్వాలు సైతం శ్రద్ధ తీసుకోకపోవడంతో సహకార సంఘాల్లో ఉత్పత్తి అవుతున్న వస్త్రాలను

2 లో




ప్రజాస్వామ్య ఆలయానికి

## వీడ్కోలు పలుకుతున్నా..

- పార్లమెంటులో ఇదేనా చివరి ప్రసగం
- అమరావతి కోసం పార్లమెంటులో ఎన్నోసార్లు మాట్లాడాను
- పార్లమెంటులో భావోద్వేగంతో మాట్లాడిన గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్

• వివరాలు 2లో..

## త్వరలో నా రాజకీయ నిర్ణయం చెబుతా

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** మండలంలోని ఐతవరం గ్రామంలో మైలవరం నియోజకవర్గానికి కొత్త ఇంచార్జీ నియమించిన సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అధిష్టానం నియోజకవర్గంలో నిర్వహించిన పరిమాణాల దృశ్య నేను

మిగతా 2లో...



## భయపడుతున్న సీఎం జగన్

- అసెంబ్లీకి వెళుతుంటే అడ్డుకుంటారా?
- ఎమ్మెల్యేలను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎక్కడిది?
- పోలీసులను ప్రశ్నించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

2

## చేయిచేయి కలుపుదాం

సాయుధ దళాల పతాక నిధికి విరాళాలు సమకూర్చడంలో జిల్లా అధికారుల కృషి భేష్ : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవానుల కుటుంబాల సంక్షేమానికి చేపట్టే కార్యక్రమాలకు ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరివిగా విరాళాలు అందించిన వారి సేవలు చిరస్మరణీయమని.. భవిష్యత్తులోనూ మరింత సహాయం

మిగతా 2లో

## టీడీపీలో భారీగా చేరికలు

● 3లో..

(మొదటిపేజీ తరువాయి)

## చేయిచేయి కలుపుదాం

అందించేందుకు చేయిచేయి కలుపుదామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి-2022 కార్యక్రమం ద్వారా రూ.41.22 లక్షలను సమకూర్చి.. రాష్ట్రంలోనే కాకుండా దక్షిణ భారత దేశంలోనే ఎన్టీఆర్ జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో భాగస్వాములైన అధికారులను అభినందించే కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. డీఆర్డీఏ ద్వారా రూ.11.80 లక్షలు, డ్వామా పీడీ ద్వారా రూ. 2 లక్షలు, మెప్మా పీడీ ద్వారా రూ. 2.25 లక్షలు, యూసీడీ పీవో ద్వారా రూ. 10 లక్షలు, జిల్లా పౌర సరఫరాల అధికారి ద్వారా రూ. 1.28 లక్షలు నిధికి సమకూర్చి జిల్లాను నెం.1గా నిలపడంలో భాగస్వాములైన డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, మెప్మా ఏవో డీవీవీఎస్ఎన్ రాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మోహన్‌బాబులను అభినందించి కలెక్టర్ డిల్లీరావు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గణనీయంగా విరాళాలు అందించడంలో భాగస్వాములైన అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నిధికి విరాళాల సేకరణలో రాష్ట్రంలోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనే ఎన్టీఆర్ జిల్లా నెం.1 స్థానంలో నిలవడంతో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. మున్ముందు ఇదే విధంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సహాయమందించడంలో ప్రతి ఒక్కరూ కీలక భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కళ్యాణ వీణ హాజరయ్యారు.

## త్వరలో నా రాజకీయ నిర్ణయం చెబుతా

ఇబ్బందులు పడుతున్నాను. ఇసుక గురించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన నియోజకవర్గంలో ప్రజలకు సమాధానం చెప్పుకునే పరిస్థితి లేదు. అమ్మవడి, చేయూత వలన ప్రజలకు వచ్చేది ఏమీ ఉండదు ప్రజలు ఉద్యోగులు అడుగు తున్నారు ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాము. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి మా బాధలు చెప్పుకునే పరిస్థితి లేదు. మంత్రి పదవి ఇస్తే అందరినీ కలుపుకొని పోవాలి కాని పై వారు వీటి గురించి పట్టించుకోవడం లేదు.పరిశ్రమలు మూతపడుతున్నాయి ఫాల్స్ మార్చాలని చెప్పిన పట్టించుకోవడం లేదు.

నాకు రావాల్సిన నిధులు మంజూరు చేయలేదు. రేపే రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయినా అధికారం రావచ్చు. మాట తప్పను మడవ తిప్పాను చెప్పే అధికారం జగన్ మోహన్ రెడ్డికి లేదు. ఈ రోజు నుండి నామీద కథనాలు మొదలు అవుతాయి.నేను ఏ వేదికను చేరుతానని త్వరలో చెప్తుతాను.దేవినేని ఉమామహేశ్వరరావు చేసిన విమర్శ లు కాలమే సమాధానం చెప్పుతుంది.మైలవరంలో అవినీతి కొంత మంది చే స్తున్న నేను చెప్పుకునే పరిస్థితి లేదు.మైలవరం నియోజకవర్గం పై నివేదికలు మార్చి పంపిస్తున్నారు.ముఖ్యమంత్రి ఎవరిని ఆయన కార్యాలయంలో ఏ కులాన్ని పెట్టుకున్నారు.నేను నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నేను ఎప్పుడూ తిట్టలేదు.నేను ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తాను అనేది అది కూడా త్వరలో పూర్తిగా సమాధానం చెబుతా అన్నారు.

## భయపడుతున్న సీఎం జగన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అసెంబ్లీకి వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎక్కడిదని టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద 'బైబై జగన్' అంటూ ప్లకార్డులు పట్టుకొని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. బారికేడ్లు అడ్డుపెట్టి పోలీసులు వారిని అడ్డుకోవడంతో నేతలు వాగ్వాదానికి దిగారు. జాబ్ క్యాలెండర్ విడుదల ఎప్పుడు? పోలవరం పూర్తి ఎక్కడ? అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పనైపోయిన వైసీపీ ప్రభుత్వం గురించి ప్రత్యేకంగా చెప్పేందుకు ఏముంటుందని వ్యాఖ్యానించారు. తమను చూసి సీఎం జగన్ భయపడుతున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చే నేతలను అడ్డుకునే కొత్త సాంప్రదాయానికి వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దుయ్యబట్టారు. అనంతరం బారికేడ్లను తోసుకుంటూ కాలినడకన అసెంబ్లీకి వెళ్లారు.

### జగన్‌కు ఇవే చివరి సమావేశాలు..

అంతకుముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీలా ఒక స్థానానికి ఉదయం ఒకరిని, రాత్రికి మరొకరిని మార్చే పార్టీలు తెలుగుదేశం, జనసేన కావన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఒక అబద్ధాల కోరని నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. 'జగన్ ఇంటికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు.. అందుకే సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. పులివెందులలో గెలుపుపై జగన్ నమ్మకం కోల్పోయారని.. వ్యక్తిగతంగా కూడా ఆయనకు ఇవే చివరి సమావేశాలన్నారు. డీఎస్సీ విషయంలో 5 ఏళ్లుగా సీఎం తమని మోసం చేశారంటూ బాలకృష్ణకు నిరుద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పక న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బక్కచిక్కుతున్న చేనేత కార్మికులు





(మొదటిపేజీ తరువాయి)

ఆప్కో కొనుగోలు చేయడం లేదు. దీంతో సహకార సంఘాలు బయట మార్కెట్లో అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడటంతో చాలా మంది వృత్తిని విరమించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆ సంఘాల నేతలు, కార్మికులు వాపోతున్నారు. ఉదాహరణకు 20-25 సంవత్సరాల క్రితం ఒక్క అవనిగడ్డ మండలంలోనే 250 నుండి 300 మగ్గాలపై చేనేత కార్మికులు ఆధారపడి నేత నేసి జీవనోపాధిని కొనసాగించేవారు. నేడు మండలంలో కేవలం నాలుగు నుండి ఐదుగురు మాత్రమే నేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. చేనేతపై జీవనం కొనసాగించాలంటే ( ఇంటిళ్ళపాది) ఇంట్లో నలుగురు వ్యక్తులు ఉంటే నలుగురు రోజంతా కష్టపడినా జీవనం అరకొరగానే కొనసాగుతుందని వాపోతున్నారు. అవనిగడ్డలోనే వీరి పేరు మీదుగా ఒక కాలనీ (వీవర్స్) కూడా ఉండటం. ఆ కాలనీలో నేడు నేత నేసే వారు కరువవ్వడం. గతంలో నేతన్నలు పొడుగు, అచ్చు అతకడం, చిలపలు చుట్టడం వంటి కార్యక్రమాలన్నీ నిర్వహించాలి అంటే ఇంటిళ్ళపాది చాకిరి చేసినా బ్రతుకు భారంగా మారడంతో చేనేత కార్మికులు నేడు చేనేత పనికి దూరం అవుతున్నారు. ప్రభుత్వం కొంత మంది చేనేత కార్మికులకు మాత్రమే సంవత్సరానికి 24 వేల రూపాయలు అందిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో చేనేత కార్మికులకు నేతన్న నేస్తం అందడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో చేనేత వృత్తే కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. చేనేత కార్మికులు నేసిన నేతను స్వయంగానే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో నేత నేసుకోవడం, ఈ ఉత్పత్తులను వారే అమ్ముకోవడం భారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అందించాల్సిన పథకాలను, రాయితీలను పూర్తి స్థాయిలో అందిస్తే కానీ, నేతన్నల కల సహకారం అవుతుంది.

అవనిగడ్డలో ఖాదీ బోర్డును ఏర్పాటు చేసేందుకు 25 సెంట్ల స్థలాన్ని 10 సంవత్సరాల క్రితమే కేటాయించినప్పటికి నేడు ఆ స్థలం కాస్తా చిట్టడివిని తలపించేలా మారింది. కుటుంబ సభ్యులంతా వారం రోజుల పాటు అహర్నిశలు శ్రమించిన జీవనోపాధిమాత్రం అరకొరగానే సాగుతుందని ప్రస్తుత పరిస్థితిలో జీవనం గడవకపోవడంతో చేనేతను అటకెక్కించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోతున్నారు. చేనేతను బ్రతికించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్న మాటలు మాత్రం ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలో పెట్టి చేనేత కార్మికుల కళ్ళల్లో వెలుగులు నింపాలని చేనేత కార్మికులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. నేత వస్త్రాలనే ధరించాలి, చేనేతనే ప్రతి ఒక్కరూ వినియోగించాలి అని ఏ ప్రభుత్వం మారినా సూచించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. నేడు చేనేత కార్మికులకు బ్రతుకు భారంగా మారింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులపై దృష్టి సారించి షోరూమ్‌లు ఏర్పాటు చేసి చేనేత వస్త్రాలను అమ్మకాలు భారీగా జరిగేలా చూడాల్సిన భాద్యత మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది.

# ప్రజాస్వామ్య ఆలయానికి వీడ్కోలు పలుకుతున్నా..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్. సోమవారం మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా గల్లా జయదేవ్ పలు అంశాలను ప్రస్తావించారు. మా కుటుంబానికి యాభై ఏళ్ళ రాజకీయ చరిత్ర ఉంది.ప్రజల కోసం పోరాడే వారసత్వం ఉన్న కుటుంబం నుంచి వచ్చాను,మా తాత రాజగోపాల్ నాయుడు స్వాతంత్రా పోరాటం చేసిన వ్యక్తి, ఆయన గురువు ఎన్జీ రంగా. ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చాను, మా తల్లి కూడా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు, మంత్రిగా పని చేశారు, నేనుకూడా ఎప్పుడూ ప్రజా జీవితంలో ఉండాలని, ప్రజలకు సేవ చేయాలని కోరుకునేవాడిని దాని ఫలితమే,నా నియోజకవర్గ ప్రజలు నన్ను ఈ సభలో ఉండాలని నిర్ణయించారు. కాబట్టి, నేను ఈ ప్రతిష్ఠాత్మక సభలో రెండవసారి సభ్యునిగా మీ ముందు ఉన్నాను. వివిధ కారణాల వల్ల నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయటం లేదు, ప్రజాజీవితంలో ఉండి పారిశ్రామికవేత్తగా కొనసాగడం అంత సులభం కాదని నేను గ్రహించాను.. కాబట్టి, నా రాజకీయ జీవితానికి విరామం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, దేశానికి సేవ చేయాలనే నా నిబద్ధత, సంకల్పం స్థిరంగా ఉంది,నా సంస్థల ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని నేను భావిస్తున్నాను పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను సృష్టించడం, దేశానికి ఆదాయాన్ని, సంపదను సృష్టించడం అనేక సంక్షేమ చర్యల ద్వారా. ఇతర రూపంలో దేశానికి సేవ చేస్తామని ప్రకటించారు.. నాకు పార్లమెంట్ సభ్యుడిగా రెండు సార్లు అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడు, కి,నన్ను గెలిపించిన గుంటూరు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, లోక్‌సభ స్పీకర్, సభ్యులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు.. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ తో ఈ కొత్త పార్లమెంట్ మన నాగరికత, సంస్కృతికి మరో నిదర్శనం.అయోధ్యలో రామమందిరాన్ని ప్రతిష్ఠించినందుకు ప్రధాని మోదీ కి దేశం మొత్తం ఎంతో రుణపడి ఉంటుంది. హిందువుల 500 ఏళ్ల కల సాకారం అయింది, ప్రధాని మోదీ నాయకత్వానికి, దేశం పట్ల ఉన్న విజన్.కు అభినందిస్తున్నాన్నారు.. గత పదేళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది, వాటికీ ఉదాహరణలు:- జీ20 దేశాలలో మన దేశాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మార్చింది. చంద్రయాన్-3 ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువంపై భారత జెండాను ఎగురవేసి ఆదిత్య మిషన్‌ను ప్రారంభించింది అతిపెద్ద సముద్ర వంతెనను కలిగి నా - అటల్ సేతు. ఆర్టికల్ 370 తొలగింపు, ట్రిపుల్ తలాక్, మైనారిటీలకు పౌరసత్వం, 150 దేశాలకు కోవిడ్ ఉచిత వ్యాక్సిన్‌లతో విజయవంతంగా వ్యవహరించడం. పట్ల ప్రధానికి అభినందనలు తెలిపారు. పీఎం-కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన. నా పదేళ్ల పదవీ కాలంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై పార్లమెంట్లో మాట్లాడటం తనకు ఎంతో గర్వ కారణంగా ఉందని చెప్పారు. నా కమిటీలతో విలువైన సూచనలు, సలహాలు




ఇచ్చాను. వాటిలో కొన్ని ఆమోదించబడ్డాయి.కొన్ని విధానంగా అమలు చేయబడ్డాయి. అందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు.తెలుపుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం పార్లమెంటులో చాలాసార్లు మాట్లాడాను, అమరావతి కోసం 1500 రోజులకు పైగా రైతులు, మహిళలు ఇప్పటికీ పోరాడుతున్నారు అమరావతి అభివృద్ధికి రూ.1500 కోట్లు, గుంటూరు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు రూ. 1000 కోట్లు నిధులు సాధించాను, గుంటూరు లోక్‌సభ పరిధిలో దాదాపు 20,000 గృహాలు మంజూరు చేయబడ్డాయి రాజధాని అమరావతి ప్రాంత 29 గ్రామాల రైతులకు పన్ను మినహాయింపు పొందడంలో విజయం సాధించాను. అతి ముఖ్యమైన విషయం విభజన చట్ట హామీలు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదు. ఈ సభలోనే హామీ ఇచ్చిన ఈ పవిత్రమైన వాగ్దానాలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరుతున్నాను ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం ప్రధాన విధి. కానీ, ఆంధ్రప్రదేశ్ లో.క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలను డిఆర్‌ఓలు, స్థానిక సిబ్బంది ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. వ్యాపారవేత్తలు రాజకీయ లలో కీలక పాత్ర పోషిస్తారు, నా అభిప్రాయం ప్రకారం ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే స్వేచ్ఛ ఉండాలి, వ్యాపారంపై ప్రతీకార చర్యలకు, దాడులకు భయపడకుండా తమ భావాలను వ్యక్తీకరించడానికి, వ్యతిరేకంగా నిలబడటానికి వారికి స్వేచ్ఛ ఉండాలి. వేధింపులకు గురికాకుండా చూసుకోవాలి. నేను రాజకీయాలకు దూరంగా ఉన్నా,దేశానికి ఉపాధి అవకాశాలు, ఆదాయం, సంపద సృష్టించడం ద్వారా వ్యాపారవేత్తగా నా రాష్ట్రానికి, దేశానికి నేను సహకారం అందిస్తూనే ఉంటాను. 14 సంవత్సరాల వనవాసం తర్వాత రాముడు తిరిగి వచ్చినట్లే, నేను నా పూర్తి సమయాన్ని రాజకీయాలకు కేటాయించగలిగినప్పుడు, నేను కావాలనుకునే ప్రజలకు అర్హులైన ప్రతినిధిగా ఉండగలిగినప్పుడు, నేను బలంగా తిరిగి వస్తాను. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి మద్దతు ఇస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# గన్నవరం టీడీపీలో భారీగా చేరికలు



**గన్నవరం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. ఆదివారం సాయంత్రం గన్నవరంలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహించిన యువదళం బహిరంగ సభలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్‌ల సమక్షంలో టీడీపీలో చేరగా వారికి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలో చేర్చుకున్నారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం ఎంపీటీసీ జోగా మల్లీశ్వరి, బాపులపాడు మండలం దంటకుంట్ల గ్రామ సర్పంచ్ యజ్జవరపు వెంకట రంగారావు, ఉపసర్పంచ్ పల్లి రవిబాబు, ఆర్.బి.కె అధ్యక్షులు యజ్జవరపు శ్రీనివాసరావు, మాజీ గ్రామ వైసీపీ అధ్యక్షులు యజ్జవరపు సత్య నారాయణ, పలువురు వార్డు సభ్యులు నాయకులు సుమారు 50 మంది టిడిపిలో చేరారు. బొమ్ములూరు గ్రామానికి చెందిన పాతూరి క్రాంతికుమార్, సొంగ నవదీప్, శాంతి వర్ధన్, కలపాల సందీప్, పాతూరి శాంతి బాబు, పాతూరి బబ్లు 30 మంది టిడిపిలో చేరారు. కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొల్లి సత్య నారాయణ (నాని) కొల్లి రంగబాబు, మూల్పూరి ధన కోటేశ్వరావు, పరసా నాగబాబు, జుజ్జువరపు ప్రకాష్, ముల్లంగి విజయబాబు తదితరులు 15 మంది టిడిపిలో చేరారు. బిళ్లనపల్లి గ్రామానికి చెందిన తోట శ్రీను, అబ్బ దాసరి నాగేశ్వరావు, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన మాగంటి రంగారావు, నెరుసు గోపాలకృష్ణ యాదవ్, శేషు, ప్రవీణ్ కుమార్,పి. గణేష్, ఎం.అనిల్ కుమార్, జె. బాలరాజు, ముస్తాబాద్ గ్రామానికి చెందిన కలపర్తి అనిల్ కుమార్, కూరేటి శ్రీనివాస్ బాబు, కైలే సురేష్, పావులూరి ప్రదీప్, శ్రీకాంత్ తదితరులు 20 మంది, కేసరపల్లి గ్రామ వైసీపీ యూత్ అధ్యక్షులు బేతాళ ఈశ్వర్, జక్కులనెక్కలం గ్రామానికి చెందిన కే.డి.సి.సి బ్యాంక్ డైరెక్టర్ కాట్రు శ్రీనివాసరావు, కాట్రు అప్పారావు, కాట్రూ వెంకటేశ్వరరావు, కాట్రు బాబు, బూతుమిల్లిపాడు కు చెందిన సతీష్, గన్నవరం గౌడపేటకు చెందిన ఆకాష్, ధనుష్, అంకాలు, స్వామి, శ్రీను, డేవిడ్, నరేష్ తదితరులు 23 మంది టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి యార్లగడ్డ వెంకట్రావు స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన వారితో టీడీపీ నాయకులు సమన్వయంతో పని చేస్తూ ముందుకు సాగాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు.

## డాక్టర్ ఘంట విజయ్ కుమార్‌కు సేవా రత్న పురస్కారం



**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ప్రవాసాంధ్ర తెలుగు సంఘం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్తంగా సోమవారం విశ్వవిద్యాలయ సభా ప్రాంగణంలో తెలుగు భాషా సేవ రత్న పురస్కారాలను పత్రిక రంగంలో విశేష కృషి చేసిన వారికి అందజేశాయి. ప్రముఖ పాత్రికేయులు పలు పత్రికల కాలమిస్ట్ వ్యాఖ్యత డాక్టర్ విజయ్ కుమార్ గంటాకు తెలుగు భాషా సేవారత్న సాఫల్య పురస్కారం లభించింది. ప్రఖ్యాత తెలుగు రచయితలు కొలకలూరి ఈనాక్ ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఫారెన్సీ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ ప్రమీల ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూప రాణి అధికార భాష సంఘంఅధ్యక్షులు. పి విజయ బాబు ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ఆంధ్ర తెలుగు సంఘం అధ్యక్షులు డాక్టర్ మేడపాటి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఈ పురస్కారాన్ని డాక్టర్ విజయ కుమార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అధికార భాష సంఘం అధ్యక్షులు విజయబాబు మాట్లాడుతూ మౌనంగా ఏమి ఎరగనట్టు ఉంటూ తెలుగు పత్రిక రంగంలో జర్నలిస్టుగా కాలమిస్టిగా విశేష సేవలు అందిస్తున్న డైనమిక్ పాత్రికేయలు డాక్టర్ గంటవిజయ్ కుమార్ కి ఈ అపూర్వమైన అవార్డును అందజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు దశాబ్దాల పై పడి పత్రిక రంగంలో విశేషాలు అందించిన సీనియర్ పాత్రికేయులుతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ ఘంటా విజయ్ కుమార్‌ను సమాచార పౌర సంబంధాల డిడి సురేంద్రనాథ్, డిపిఆర్ఓ మోహన్ ఏపీఆర్ఓ ప్రసాద్ రాష్ట్ర సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరిబాయి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## శ్రీబాలాజీ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక రామానాయుడుపేట లోని శ్రీ బాలాజీ విద్యాలయం 6వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బందరు కళ్యాణి ప్రెస్‌ను దర్శించారు. ప్రొప్రైటర్ ఆదిత్య ఋత్విక్, మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ 1958లో కళ్యాణి ప్రెస్ ప్రారంభింబడినదని అన్నారు. గవర్నమెంట్ సెక్టార్, ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించినటువంటి అన్ని రకాల ఫారాలు రిజిస్టర్స్ ఈ కళ్యాణిప్రెస్‌లో విక్రయించబడతాయని అంతేకాక స్టేషనరీ కూడా లభిస్తుందన్నారు. ఆర్డరు పై శుభలేఖలు, విజిటింగ్ కార్డులు ప్రింట్ చేయబడతాయని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెఎన్ఆర్, జయలక్ష్మీ, స్వాతి, జ్యోతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని రంగాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ తబిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఫిబ్రవరి 23వ తేదీన వరకు అన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన జరుగుతుందన్నారు. అర్హత ఉన్న విద్యార్థినీలు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## దాతల సహకారంతో ప్రయాణికుల విశ్రాంతి భవనం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దాతల సహకారంతో ప్రయాణికులకు నూతనంగా విశ్రాంతి భవనం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని వేకనూరు వంతెన కూడలిలో ఆ గ్రామానికి చెందిన కాశీభట్ల నాగభూషణం జ్ఞాపకార్థం వారి మనుమళ్ళు రెండు లక్షల రూపాయల వ్యయంతో గ్రామస్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. ఈ భవన నిర్మాణం త్వరలో ప్రారంభం కానున్నట్లు నిర్మాణ దాతలు తెలిపారు.

## భర్తే కాలయముడై భార్యని దారుణ హత్య



**వత్సవాయి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** మండలంలోని భీమవరం గ్రామంలో కొంగర మల్లయ్య గట్టు వద్ద వివాహిత ఘోరమైన దారుణ హత్యకు గురైంది. వివరాలకు వెళ్ళితే పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన పద్మాల సురేష్ భార్య త్రివేణిగా గుర్తించారు. పద్మాల సురేష్ త్రివేణి లకు 10 సంవత్సరాల క్రితం వివాహం అయింది వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తలకు కుటుంబ కలహాలు తరచూ గొడవలు అవుతూ ఉండేవి. ఎలాగైనా భార్యని అంతమొదించాలని భర్తే కాలయముడై పథకం ప్రకారం ఆదివారం పుణ్యక్షేత్రాలు దర్శించుకుందాము అని నమ్మించి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళుతూ పిల్లలు ఇద్దరినీ వాళ్ళ తాతయ్య, నాయనమ్మ దగ్గర వదిలి వెళ్లడం జరిగింది. వారు సాయంత్రం వరకు రాకపోవడం వల్ల పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగింది. చివరికి సురేష్ ఒక్కడే ఇంటికి రాగా త్రివేణి బంధువులకు అనుమానం వచ్చి పోలీసు వారిని ఆశ్రయించగా వారు తనదైన శైలిలో విచారణ చేపట్టి త్రివేణి ఎక్కడ అని అడగగా తనని ఘోరంగా,అతికిరాతకంగా భార్య అనే కనికరం లేకుండా క్రూర మృగంలా బండరాళ్లతో మోది అంతమోదించాను అని నిందితుడు ఆ హత్య నేనే చేశాను అని ఒప్పుకోవడం విశేషం. పోలీసులు మృతదేహం ఎక్కడ అని ప్రశ్నించగా తను హత్య చేసిన ప్రదేశం దగ్గరికి తీసుకు వెళ్లడం జరిగింది.విగత జీవిగా ఉన్న త్రివేణిని చూసి బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు.నిందితున్ని అదుపులోకి తీసుకొని వత్సవాయి ఎస్సై అభిమన్యు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## క్యూఏఐతో మరెంగో ఆసియా హాస్పిటల్స్ భాగస్వామ్యం




**విజయవాడ మేజర్ న్యూస్ :** అహ్మదాబాద్ మరెంగో సిమ్స్ హాస్పిటల్లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాలిటి అండ్ పేషెంట్ సేఫ్టీ ఇన్ స్ట్రోక్ కేర్ స్థాపించేందుకు మరెంగో ఆసియా హాస్పిటల్స్, ది క్వాలిటి అండ్ అక్రెడిటేషన్ ఇన్స్టిట్యూట్ (క్యూఏఐ) చేతులు కలిపాయి. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలపరచడంపై దృష్టి కేంద్రీకరిస్తూ, స్ట్రోక్ సంరక్షణ చికిత్సను మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ భాగస్వామ్యానికి ఎంఓయూను మరెంగో ఆసియా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ గ్రూప్ సీఈఓ డాక్టర్ రాజీవ్ సింఘాల్, క్యూఏఐ సీఈవో డాక్టర్ బి కే రాణా ప్రారంభించారు.

## జనవరిలో ఒక లక్ష మంది వినియోగదారులను చేర్చుకున్న హెచ్‌డీఎఫ్‌సీ స్కై

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ పెట్టుబడుల సర్వీస్ ప్రొవైడర్ హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ ఫ్లాట్ ప్రైసింగ్ ఈక్విటీ బ్రోకింగ్ యాప్ జనవరి 2024 లో ఒక లక్షకు పైగా వినియోగదారులని చేర్చుకుంటున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 2023లో ప్రారంభించబడిన ఫ్లాట్ ప్రైస్ బ్రోకింగ్ యాప్ ప్రస్తుతం దాని ప్లాట్‌ఫారమ్‌లో మొత్తం మూడు లక్షల మంది వినియోగదారులని కలిగి ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ స్కై అనేది ఈక్విటీ, ఎంఎఫ్, గ్లోబల్ ఇన్వెస్టింగ్, మరిన్ని వాటికి ఇది ఒక పెట్టుబడి అవసరాలకి ఒక స్టాప్ షాప్ ప్లాట్‌ఫాం. ఇది ఆర్థిక మార్కెట్లలో సజావుగా పాల్గొనడానికి, వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి అన్ని అనుభవ స్థాయిల పెట్టుబడిదారులు, వ్యాపారులకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది.

## మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్



**విజయవాడ మేజర్ న్యూస్ :** మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్ అని ఎన్ఎస్ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. 'నేను మధ్యంతర బడ్జెట్ కు 10కి 10 రేటింగ్ ఇస్తాను. ఈ బడ్జెట్ వృద్ధి, సంక్షేమం, ఆర్థిక నియంత్రణపై దృష్టి పెడుతుంది. అదే సమయంలో విధానాలు, పన్నులపై కొనసాగింపును నిర్ధారిస్తుంది. కఠినమైన, మృదువైన మౌలిక సదుపాయాలపై అధిక వ్యయం చేయడం, తత్ఫలితంగా ఉద్యోగ కల్పనను సులభతరం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఈ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, యువతకు తగినంతగా ప్రాధాన్యతని అందిస్తుంది. మొత్తం ఆర్థిక వృద్ధికి మంచి సూచన, తద్వారా అనిశ్చిత ప్రపంచంలో మనల్ని మంచి స్థితిలో ఉంచుతుంది. 5.8 శాతం వద్ద, ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం సవరించిన ద్రవ్య లోటు బడ్జెట్ అంచనా నుండి 10 బీపీఎస్ మెరుగుదల చూపింది. కాపెక్స్ ఖర్చు 16.9 శాతం పెరిగి రికార్డు స్థాయిలో రూ. 11.11 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది జిడిపిలో 3.4 శాతాన్ని సూచిస్తుంది. ఖర్చుల నాణ్యత కూడా మెరుగుపడింది, ఇప్పుడు మొత్తం వ్యయంలో 23.3 శాతం మూలధన వ్యయం వుంది. 30 సంవత్సరాలలో ఇది అత్యధికం. మొత్తంమీద, వృద్ధి, వివేకం, పారదర్శకతపై నిరంతర దృష్టితో మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్' అని ఆశిష్‌కుమార్ చౌహాన్ పేర్కొన్నారు.

## గణేష్ నగర్‌లో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతంలో ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు(నాని) చొరవతో రూ. 10.00 లక్షల అంచనా వ్యయంతో 127 మీటర్ల సిమెంట్ రోడ్డు పనులకు ఎంపీపీ గద్దె పుష్ప రాణి సోమవారం శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, పీఆర్ ఏఈ సూరి బాబు, కాంట్రాక్టర్ కె.కిరణ్ కుమార్, శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు డి. సాయి కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన డా॥ చంద్రశేఖర్, రామ్ చరణ్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో సోమవారం అవనిగడ్డ వైసీపీ సమన్వయ కర్త డా॥ సింహాద్రి చంద్రశేఖర్ రావు వారి కుమారుడు సింహాద్రి రామ్ చరణ్‌లు వైసీపీ కండువాలను కప్పుకున్నారు. ఐదు రోజుల క్రితం అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యా శాఖామంత్రి బోత్స సత్యనారాయణ ప్రకటించడంతో నాలుగు రోజుల పాటు డా॥ సింహాద్రి చంద్రశేఖర్ రావు బంధువులు, మిత్రులకు అందుబాటులోనికి రాకపోవడంతో రాజకీయాల్లోకి వస్తారా... రారా అనేది దోబూచులాడి సోమవారం తెర తొలిగినట్లయ్యింది. డా॥చంద్రశేఖర్ మచ్చలేని మాజీ మంత్రి దివంగత సింహాద్రి సత్యనారాయణరావు తనయుడు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులుగా నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజలకు సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్న మచ్చలేని మహామనిషి సింహాద్రి చంద్రశేఖర్‌రావు. సింహాద్రి చంద్రశేఖర్‌ను రాజకీయాల్లోకి రావాలని 1999, 2004 లో అప్పటి టిడిపి ప్రభుత్వం వత్తిడి చేసినప్పటికి అనంతరం 2009లో ప్రజారాజ్యం తరుపున పోటీచేస్తున్నట్లు వదంతలు వచ్చినప్పటికీ క్రియాశీలక రాజకీయాల్లోకి మాత్రం రావడానికి సింహాద్రి చంద్రశేఖర్ అప్పట్లో ఇష్టపడలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన మెచ్చి ఆ ప్రభుత్వం వైపు ఆకర్షితులు కావడం,జగన్‌మోహన్‌రెడ్డి వైద్యశాఖకు సంబంధించి కీలక బాధ్యతలు అప్పుచెప్పడం తదనంతరం జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని బోత్స అవనిగడ్డ శాసన సభ్యత్వ అభ్యర్థిగా ఖరారు చేశారు. సింహాద్రి పార్టీలో చేరి కండువా కప్పుకోవడంతో దివిసీమ వ్యాప్తంగా ఆయన అభిమానులు మిఠాయిలు పంచుకుని టపాసులు కాల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా హేమమాలిని



**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** మున్సిపల్ కమిషనర్‌గా హేమమాలిని సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి కమిషనర్ గా ఉన్న మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాస్ నుంచి ఆమె భాధ్యతలు స్వీకరించారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ హేమామాలినికి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మొవ్వ తహసీల్దార్‌గా వెంకటలక్ష్మి



**మొవ్వ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న అధికారుల బదిలీల్లో భాగంగా కాకినాడ ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న సిహెచ్.వెంకటలక్ష్మిని మొవ్వ తహసీల్దారుగా బదిలీ చేయడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహసిల్దారుగా పనిచేసిన సిహెచ్.వీరాంజనేయ ప్రసాదును అమలాపురం బదిలీ చేయడంతో ఆయన స్థానంలో వెంకటలక్ష్మి మొవ్వకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ వెంకటలక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ గోపాలరావు, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్, ఆర్ఐ ఈ విజయలక్ష్మి, మండల సర్వేయర్ కిషోర్, పలువురు వీఆర్వోలు వీఆర్ఏలు సచివాలయ సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తహసీల్దార్‌గా ఎం.సునీల్ కుమార్ బాధ్యతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నూతన తహసీల్దార్‌గా ఎం.సునీల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సునీల్ కుమార్ పశ్చిమ గోదావరి జిల్లా హుండీలో తహసీల్దార్‌గా పనిచేస్తూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన బదిలీలలో అవనిగడ్డ తహసీల్దార్‌గా బదిలీపై రావడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి నూతన తహశీల్దార్‌గా వచ్చిన సునీల్ కుమార్‌ను డిటి కేశవి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆద్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది సోదర స్వాగతం పలుకగా రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, విఆర్.ఎలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బందర్ ఆర్‌డిఓను మర్యాదపూర్వకంగా కలిసేందుకు మచిలీపట్నం తరలివెళ్ళారు.

# ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్, సీసీఎస్ సీఐ





**ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మంచి చేయాలని ఎమ్మెల్యే సూచన**

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ మున్సిపల్ కమిషనరుగా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన జి.బాల సుబ్రహ్మణ్యం, సీసీఎస్ సీఐగా వచ్చిన ఇ.రమణి ఎమ్మెల్యే కొడాలి నానిని ఆయన స్వగృహంలో సోమవారం వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి పరిచయం చేసుకున్నారు. అధికారులతో ఎమ్మెల్యే వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. పట్టణ అభివృద్ధి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని కమిషనరుకు సూచించారు. ప్రజలకు మంచి చేస్తూ అధికారులు చేసే కార్యక్రమాలకు తాను అన్ని విధాలుగా మద్దతుగా ఉంటానని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో కిలకమైన సీసీఎస్ బాధ్యతలు చేపట్టిన రమణికు ఎమ్మెల్యే కొడాలి నాని శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో తాను స్నేహభావంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన అధికారులకు స్పష్టం చేశారు.



## ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను కలిసిన నూతన ఎస్ఐ ధర్మరాజు



**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని, శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని చందర్లపాడు ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ధర్మరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ రూరల్ పరిధిలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని.. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో మెలుగుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా రెవిన్యూ అధికారి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని నూతన జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.

## నూతన తహసీల్దార్‌లుగా పి.సతీష్, పి.లక్ష్మీ బాధ్యతలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ద్వారకా తిరుమల నుండి మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ పి.సతీష్, గణపవరం నుండి మచిలీపట్నం సౌత్ మండలం తహసీల్దార్‌గా పి.లక్ష్మీ సోమవారం నూతనంగా జాయిన్ అయినారు.

## గన్నవరం తహసీల్దార్‌గా ఎం. సీతా పవన్ కుమార్



**గన్నవరం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** గన్నవరం నూతన తహసిల్దార్ గా ఎం సీతా పవన్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వీరు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం తహసీల్దార్‌గా పనిచేశారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా గన్నవరానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## కంచికచర్ల తహసీల్దార్‌గా వి.సుస్వాగతం



**కంచికచర్ల ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** మండల తహసీల్దార్‌గా వి. సుస్వాగతం సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాజమండ్రి అర్బన్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుస్వాగతంను ఎన్నికల బదిలీలలో భాగంగా కంచికచర్లకు బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన పి. శంకర్ బాబు విజయవాడ నార్త్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఎన్నికలు సమర్థవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ తెలిపారు. ఇందుకు కార్యాలయం సిబ్బందితోపాటు అన్ని విభాగాల సిబ్బంది, అధికారుల సహకారం తీసుకుంటానని తెలిపారు. నూతనంగా తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుస్వాగతంను డిప్యూటీ తహసీల్దార్ నాగుల్ మీరా, కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ లు, విఆర్వోలు మొక్కను బహుకరించి, శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

## జల జీవన్ మిషన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో "జలజీవన్ మిషన్" పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు చేశారు. మునగాలపల్లి గ్రామంలో రూ.92.70 లక్షలు.. ముప్పాళ్ళ గ్రామంలో రూ.61.20 లక్షలు.. అంబారు పేట గ్రామంలో రూ.39.43 లక్షల అంచనా వ్యయంతో పైపులైన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు.ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ పనులు.. ఏ పల్లెలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్ల ఏర్పాటు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. త్వరలోనే నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ తో నూరుశాతం కచ్చితత్

గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ : రోగి పూర్వ స్థితిని సంతరించుకునే అవకాశం ఇన్ఫెక్షన్ స్థాయి ని తగ్గించవచ్చు ప్రముఖ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి ... మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలలో రానున్న కాలంలో రోబోటిక్ పాత్ర చాలా కీలకకం కానుంది అని,సర్జరీలో నూరుశాతం కచ్చితత్వం సాధించవచ్చని ప్రముఖ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం కొంతమేర ఈ సర్జరీ ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ రోగికి అన్ని విధాలా అనుకూలతలను తెచ్చిపెడుతుందని తెలిపారు. సోమవారం స్థానిక అరండల్ పేట లోని సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కీళ్ల మార్పిడిలో రోబో పనితీరును విలేకరుల సమావేశంలో ప్రత్యక్షంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలలో దొర్లే చిన్నపాటి మానవ తప్పిదాలను సైతం నూరు శాతం సరిచేసి రోగికి పూర్వ స్థితిని సంతరించుకునే అవకాశాన్ని కల్పిస్తుందని




చెప్పారు. పూర్తిస్థాయి ఆటోమేటిక్ రోబోతో నిర్వహించే మోకీలు మార్పిడి సర్జరీ లు ద్వారా ఇంప్లాంట్ అమరిక కచ్చితంగా ఉంటుందని ఎముక కోత తగ్గి రోగి త్వరగా కోలుకోవడం జరుగుతుందన్నారు. సర్జరీ సమయంలో మానవ ప్రమేయం నామమాత్రంగా ఉండడం, పరికరాల వాడకం తగ్గడం కారణంగా రక్తస్రావం జరగడం బాగా తగ్గిపోతుందని అన్నారు.తద్వారా బయటి రక్తం ఎక్కించే అవసరం లేకపోవడంతో, ఆపరేషన్ కు పట్టే సమయం తగ్గడం కారణంగా ఇన్ఫెక్షన్ సోకే అవకాశం దాదాపు ఉండదన్నారు. దేశవ్యాప్తంగా పూర్తిస్థాయి ఆటోమేటిక్ రోబోలు 50 వరకు ఉండగా మన ఆంధ్రప్రదేశ్లో ఇది మొదటదని తెలిపారు. ఇప్పటివరకు 150కి పైగా సర్జరీలు నిర్వహించగా నూరు శాతం ఫలితాలు వచ్చాయన్నారు. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స లలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు రోగులకు అందుబాటులోకి తీసుకురావడంలో సాయి భాస్కర్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని డాక్టర్ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. అనంతరం రోబోటిక్ సర్జరీ చేయించుకున్న రోగులు తమ అనుభవాలను వివరించారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ మర్రెడ్డి శివారెడ్డి డాక్టర్ కొనకళ్ళ శ్రీనివాస్, డాక్టర్ విజయ శేఖర్ డాక్టర్ ఎరగూటి సాంబశివారెడ్డి, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంతా నరేష్ మరణం జనసేన పార్టీకి తీరని లోటు



గుంటూరు, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నాయకుడు, బీసీ యువ నేత దొంతా నరేష్ మరణం జనసేన పార్టీకి తీరని లోటని రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించిన దొంతా నరేష్ పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పవన్ కల్యాణ్ పై గుండెల నిండా ప్రేమను నింపుకోవటమే కాకుండా ఆయన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటంలో నరేష్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. జనసేన క్రియాశీలక కార్యకర్తగా పార్టీ బలోపేతానికి ని ం పాటుపడ్డారన్నారు. తన ఆఖరి శ్వాస వరకు నరేష్ జనసేన పార్టీ కోసం శ్రమించారని జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. దొంతా నరేష్ కు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో పార్టీ నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, అడపా మాణిక్యాలరావు, నారదాసు ప్రసాద్, ఆళ్ళ హరి, దాసరి వాసు, బందారు రవీంద్ర, మెహబూబ్ బాషా, మిరియాల వెంకట్, కొదగంటి రవి, కదిరి సంజీవ్, సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య ,గుర్రాల ఉమ, మధులాల్ ,జెట్టి బాబు, దాసరి వెంకటేశ్వర్లు, నండూరి స్వామి, సుబ్బారావు, తదితరులున్నారు.

# రూ.3 కోట్లతో నిర్మించే నందివెలుగు రోడ్డుకు శంకుస్థాపన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నందివెలుగు రోడ్ పునరుద్ధరణ ద్వారా అనేక ఏళ్ల నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం జరిగిందని నగర మేయర్ కావటి శివనాగమ నోహర్ నాయుడు అన్నారు. బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి నందివెలుగు రోడ్ లోని గాంధీ బొమ్మ వరకు షుమారు 800 మీటర్ల బిటి రోడ్ ని నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్) నిధుల నుండి రూ.3 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులను సోమవారం నందివెలుగు రోడ్ జెండా చెట్టు వద్ద ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తి చేకూరి, ఎంఎల్ఏ మహ్మద్ ముస్తఫాలతో కలిసి మేయర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాటాడుతూ నందివెలుగు రోడ్ లో అనేక ఏళ్ల నుండి విస్తరణ పనుల జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం రూ.3 కోట్ల అంచ నాలతో నూతన బిటి రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే అన్ని వార్డ్ ల్లో ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎంఎల్సీ ఏసురత్నం మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా గుంటూరు నగరంలో పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా సమగ్రాభివృద్దే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారన్నారు. పాలకవర్గం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నగరంలో యుజిడి వలన తీవ్రంగా గోతులతో ఉన్న రోడ్లను మరమత్తులు చేయడం జరిగిందన్నారు. అన్ని వార్డ్ ల్లో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో ఉందని పేర్కొన్నారు. ఎంఎల్ఏ మహ్మద్ ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్.జగన్మోహన్ రెడ్డి భాధ్యతలు తీసుకున్న నాటి నుండి గుంటూరు నగర అభివృద్ధి పై ప్రత్యేకశ్రద్ద చూపుతున్నారన్నారు. వార్డ్ ల వారీగా ఏళ్ల తరబడి గత పాలకులు నిర్లక్ష్యం చేసిన సమస్యలను ప్రస్తుతం ప్రభుత్వంలో పరిష్కారం చేయడం జరిగిందన్నారు. నందివెలుగు రోడ్ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమని, అటువంటి రోడ్ ఏర్పాటుకు మేయర్, కమిషనర్ చొరవ చూపడం ఆనందంగా ఉందన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కేంద్ర నిధులైన ఎన్.క్యాప్ నుండి జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఆమోదంతో నగరంలో సుధీర్ఘ కాలంగా నుండి పెండింగ్ లో ఉన్నప్రధాన రహదార్ల పునరుద్ధరణ చేపట్టామన్నారు. నగర ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి ప్రధాన రహదార్లలో గుంతల వలన ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు శాశ్వత పరిష్కారం, నగరంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎండ్ టు ఎండ్ రోడ్ ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నందివెలుగు రోడ్ విస్తరణ పనుల్లో జీఎంసి నుండి ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, నూతన బిటి రోడ్ ని కూడా త్వరగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, నూరి ఫాతిమా, డిఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్లు పోలవరపు జ్యోతి, మహమూద్, ఇర్రి ధన లక్ష్మీ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ఉదయం హైదరాబాదుకు ఆర్టీసీ స్పెషల్ సర్వీస్

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి హైదరాబాద్ కు ప్రతి రోజూ ఉదయం 5:30 గంటలకు సూపర్ లగ్జరీ పుష్ బ్యాక్ (2o2) స్పెషల్ సర్వీస్ మంగళవారం నుండి ప్రారంభిస్తున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తెలిపారు. ఉదయం 5:30 గంటలకు 42502 సర్వీస్ నెంబర్ తో గుంటూరు లో బయలు దేరి, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, దాచేపల్లి, మిర్యాలగూడ మీదగా 12:15 గంటలకు హైదరాబాద్ చేరుతుందన్నారు. మరలా హైదరాబాద్ లో 42503 సర్వీస్ నెంబర్ తో మధ్యాహ్నం 2 గంటలకు బయలు దేరి, మిర్యాలగూడ, దాచేపల్లి, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి మీదగా రాత్రి 8:45 గంటలకు గుంటూరు చేరుతుందని చెప్పారు. గుంటూరు మరియు పరిసర ప్రాంత ప్రయాణికులు ఈ సదావకాశం ను ఉపయోగించుకొనవలసిందిగా డిపో మేనేజర్ కోరారు.

# మహిళల స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు

తుళ్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం తుళ్లూరు మండలం కేంద్రంలోని మేరీమాత హైస్కూల్లో డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి డాక్రా మహిళల ఉద్దేశించి మాట్లాడుతూ డ్వాక్రా పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా వారి సొంత ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా 988కోట్లురూపాయలుఅందించినట్లు తెలిపారుఆసరా, చేయూత లాటి కార్యక్రమాలు ద్వారా తుళ్ళూరు మండలంలో 290 కోట్లు ఇవ్వడం జరిగిందఅన్నారు అంతేకాకుండా మహిళలకు వచ్చేటువంటి ఈ లబ్ది ద్వారా వారి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడతాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చేటు వంటి స్థిరాస్తి వారి పేరుపై వుండేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసేటువంటి నిర్ణయాలు హర్షించదగవని తెలిపారు మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా నేరుగా వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు పేదరికం నుండి. .ప్రతి ఒక్కరూ బయటకు రావాలి అని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని మహిళా సాధికారత ద్వారా కుటుంబ మూలాలు బలపడతాయని నమ్మిన వారిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రథముడు అని అన్నారు మహిళకు ప్రభుత్వం ద్వారా వచ్చిన లబ్దిని చిన్న చిన్న పరిశ్రమ స్థాపించుకుని తద్వారా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమూల్ లాంటి పెద్ద కంపెనీలతో ఒప్పందాల కుదుర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత వెలుగు పిడి రవీంద్ర రావు బీసీ కార్పొరేషన్ అధికారిని దుర్గాబాయి తాసిల్దార్ సుధీర్ ఎండిఓ శివన్నారాయణ ఏపిఎం వీరయ్య డ్వాక్రా మహిళలు మండల స్థాయి వైసిపి నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జోసిల్ పరిశ్రమలో ఎన్ డి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితులపై మాక్ డ్రిల్

మేడికొండూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జోసిల్ పరిశ్రమలో అత్యవసర పరిస్థితులను ఏ విధంగా అధిగమించాలో ఎన్ డీ ఆర్ ఆఫ్ బృందం ఆధ్వర్యంలో సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ముందుగా క్లోరిన్ గ్యాస్ లీక్ అవుతున్నప్పుడు ఆ పరిస్థితిని ఏ విధంగా అధిగమించాలో ప్రాక్టికల్ గా ఎన్ డీ ఆర్ ఆఫ్ బృందం ఆధ్వర్యంలో చూపించి, అదేవిధంగా జోసిల్ ఫ్యాక్టరీ సిబ్బంది చేత ప్రాక్టికల్గా చేయించినారు. కెమికల్ డిజాస్టర్ కింద జిల్లా కలెక్టర్, వేణుగోపాల్ రెడ్డి



ఆదేశానుసారం, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ బాబు ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ భూపేంద్ర కుమార్ , భద్రతాధికారి సుజిత్ గోప్ జోసిల్ కంపెనీ సెక్రటరీ కోటా రఘురాం, ప్రొడక్షన్ అడ్వైజర్ రామినేని బెనర్జీ బాబు, యడ్లపాటి భాను ప్రసాద్ మరియు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉర్దూ పాఠశాలల తనిఖీ

మేడికొండూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తురకపాలెం గ్రామంలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎం.డి. ఖాసిం సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. పాఠశాల రికార్డులు పరిశీలించి, విద్యార్థులు ఫార్మెటివ్ పరీక్షల్లో సాధించిన మార్కులను సమీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గరికపాటి రాజారావు జయంతి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ గరికపాటి రాజారావుజయంతి సభనునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానిక గేయరచియత దేవరకొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరే టి రామారావు మాట్లాడుతూ సినీనటులు మిక్కిలినేని, పెరుమాళ్, అల్లురామలింగయ్య, జమున, వరలక్ష్మి, కాకరాల, లాంటి ఎందరో కళా కారులు రాజారావు హాలో నెంబర్ కొడితే వచ్చింది ఎంజాయ్ నాగరాజు దర్శకత్వంలో తయారైనవారే అని అన్నారు.రాజారావు చనిపోయిన రోజున మద్రాసులో ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు, ఎన్ టి రామారావు లు హాజరై తెలుగు చిత్ర పరిశ్రమప్రముఖ వ్యక్తిని కోల్పోయిందని బాధపడుతూ నివాలులు అర్పించారనియన్నారు ఈ కార్యక్రమంలో కళా కారులు ఉమామహేశ్వరరావు, కరిముల్లా, సురేష్, వనిత, లక్ష్మి, సంధ్య, జూతూరి మంగ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థిగా మెండెం దరఖాస్తు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికలలో తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తమకు కేటాయించాలని బోరుపాలెం గ్రామానికి చెందిన మెండెం కోటేశ్వరరావు దరఖాస్తు చేశారు ఈ మేరకు ఆయన సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ విజయవాడలో వార్ రూమ్ సభ్యులకు తెలిపారు.

## ఎక్స్ లెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో వీరస్థలి తెనాలి చిత్రానికి స్థానం



తెనాలి,మేజర్ న్యూస్: సుజాత ఆర్ట్ పిక్చర్స్ బ్యానర్ పై గల్లా జ్ఞాన శేఖర్ నిర్మాతగా, సహజకవి అయినాల మల్లేశ్వరరావు స్టోరీ రైటర్ గా, వరల్డ్ రికార్డ్ హెూల్డర్, సీనియర్ జర్నలిస్టు కనపర్తి రత్నాకర్ దర్శకత్వం లో రూపొందిన దేశ భక్తి చిత్రం వీరస్థలి తెనాలి ఎక్స్ లెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకుంది. గతంలో ఇదే చిత్రానికి మిరాకిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి మేకతోటి సుచరిత చేతులు మీదుగా మిరాకిల్ అవార్డును చిత్ర దర్శకుడు కనపర్తి రత్నాకర్ అందుకున్నారు. కాగా సోమవారం ఎక్స్ లెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దర్శకుడు రత్నాకర్ కు, స్టోరీ రైటర్ అయినాల మల్లేశ్వరరావు కు, నిర్మాత గల్లా జ్ఞాన శేఖర్ లకు రికార్డ్ నమోదు పత్రాలను, ధృవీకరణ పత్రాలను అందించింది. తమ చిత్రానికి అవార్డులు రావడం పట్ల చిత్ర యూనిట్ హర్షం వ్యక్తం చేసింది. పలువురు ప్రముఖులు వీరస్థలి తెనాలి టీమ్ అభినందించారు. దర్శకుడు రత్నాకర్ నటీనటులు జీవన్ శ్రీ, వెంకట్, సోమేష్, మధుకర్, అబ్రహాం లింకన్, వీరయ్య, కృపానందం, వెంకటేశ్వర రావు, వసంత యామిని తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఇదే బ్యానర్ పై రత్నాకర్ దర్శకత్వం లో పూర్తి స్థాయి కమర్షియల్ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు నిర్మాత జ్ఞాన శేఖర్ చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు. తక్షణమే అమలు చేయాలి - చాంద్ బాషా




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష సోమవారం.ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చాంద్ బాష మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటి.వరకు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎస్ రద్దు చేయలేదని, పెండింగ్లో ఉన్న డీఏలు విడుదల చేయలేదని, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీ కరణ చేయలేదని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు జడ్జిమె ంట్ అమలు చేయకపోగా సమాన పనికి సమాన వేతనం కూడా కలిపించలేదన్నారు , ఉద్యోగులకు 12 వ పిఆర్సి అయిన అమలు చేయకపోగా కనీసం ఐఆర్ కూడా ప్రకటించలేదని, ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించలేకపోయారని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు కూడా నేటికి అమలుకు నోచుకోలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటురు జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా ఆవేదన వ్యక్తం చేశారు.. ఇకనైనా ప్రభుత్వం ఉద్యోగుల యొక్క సమస్యలను ప్రాధాన్యత కలిపించివారి యొక్క మనోవేదను గుర్తించి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సాధారణ ఎన్నికల షెడ్యూల్ కు ముందే నెరవేర్చాలని చంద్ భాషా కోరారు.. అదియేకాకుండా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై త్వరితగతిన కాబినెట్ సబ్ కమిటీని నియమించి అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వ కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మురళి, కార్తీక్, నగర్ శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు నగరశాఖ ఉపాధ్యక్షులు బి శ్రీనివాసరెడ్డి నగర శాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రామనామ క్షేత్రం రోడ్డుకు శంకుస్థాపన



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని ఆర్.అగ్రహారం ప్రధాన రహదారి అభివృద్ధిలో భాగంగా 2వ ఫేజ్ క్రింద రామనామక్షేత్రం నుండి శ్రీనివాసరావుపేట బిస్మశానవాటిక వరకు 1.65 కోట్ల రూపాయలతో బి టి రోడ్డు అభివృద్ధి చేయుటకు స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేస్తున్న చగుంటూరు బినగర మేయర్ కావటిబిశివబినాగబిమనోహర్‌బినాయుడు గారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఆర్. అగ్రహారం ప్రధాన రహదారి అభివృద్ధి చేయుట స్థానిక ప్రజల చిరకాల వాంఛ అని,ఈ రహదారిని అభివృద్ధి చేయుట వలన, 5వార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆర్.అగ్రహారం ప్రధాన రహదారి అభివృద్ధిలో భాగంగా 1st పేజ్ క్రింద ఇప్పటికె వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి రామనామక్షేత్రం వరకు రోడ్లు,డ్రైన్లు,సెంటర్ డివైడర్ లైటింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందన్నారు. రహదారి అభివృద్ధిలో భాగంగా 2%అం% ఫేజ్ క్రింద ప్రస్తుతం రామనామక్షేత్రం నుండి శ్రీనివాసరావుపేట హిందూ స్మశాన వాటిక వరకు 1.65 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయుటకు శంకుస్థాపన చేశామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సదరు రహదారి యందు ఆక్రమణలు తొలగించి, డ్రైన్లు, రోడ్లు, సెంటర్ డివైడర్, లైటింగ్‌తో సుందరంగా తీర్చిదిద్దుతామ న్నారు. గుంటూరు నగరంలో అభివృద్దే ధ్యేయంగా కుల మత పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు స్థానిక ప్రజా ప్రతిని ధులతో కలిసి ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, గేదెల నాగరం గమణి రమేష్, వైయస్సార్సీపి 20వ డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యామ్ శేఖర్,ఖాజా మొహిద్దిన్, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, స్థానిక పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## పారదర్శకత పాలన సీఎం జగన్ సొంతం - సుచరిత



తుళ్లూరు మేజర్ న్యూస్ : పాలదర్శకంగా పరిపాలన సీఎం జగన్మోహన్ రెడ్డి సొంతమని మాజీ హెూం మంత్రి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుజాత పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని మేరీమాత హైస్కూల్లో నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసే గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నందుకు గర్విస్తున్నారని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అనుకునే వాళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రథమ స్థానం దక్కుతుందని తెలిపారు ఆ దిశగానే ప్రతి ఒక్కరి ఖాతాలో ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా డబ్బులు సమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆమె కొనియాడారు రెండు పేజీల మేనిఫెస్టో తీసుకుని వచ్చి పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని సుచరిత తెలిపారు 2014 ముందు రుణమాఫీలు చేస్తానని చెప్పి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తానని పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు సున్నా వడ్డీ రుణాలు ఇస్తూ...మహిళల సాధికార తకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు మండలంలో 1063 గ్రూపులు ఉన్నాయని, 290 కోట్ల రూపాయలకు పైగా డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ జరిగిన విషయాన్ని సభ్య దృష్టికి తీసుకొని వచ్చారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రజలకు అందాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి రంగంలో ఏదో ఒకరకంగా ప్రతి పేద కుటుంబానికి లభించే కోరే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు ఉన్నాయని మీరందరూ మరోసారి ఆయనను దీవించాలని కోరారు గత పాలకులు ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టారు ఇప్పుడు సత్య దూరమైనటువంటి హామీలను అందిస్తున్నారు ప్రజలు గమనించాలన్నారు ఎవరో ఇచ్చే మూడు సిలిండర్ల కంటే ఆర్థికంగా చేయూతనిచ్చి 12 సిలిండర్లకు కొనుక్కునే స్థాయికి తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని డ్వాక్రా మహిళలకు సుచరిత పిలుపునిచ్చారు చంద్రబాబు మరోసారి దొంగ హామీలతో ప్రజల్లోకి వస్తున్నాడని వారిని ఎలా నమ్ముతారని ఆమె అన్నారు ఇచ్చిన క్యాలెండర్ ప్రకారం ప్రతి వారికి లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని మరోసారి రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చిన గొప్ప వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు మహిళా శక్తి ఎంతో గొప్పదని మీ అందరి దీవెనలు కావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు మండల సీనియర్ వైసీపీ నేతలు బుర్ర వెంకట శివారెడ్డి ఆలోకం సురేష్ ఆలూరు శీను చనుమోలు రామారావు కొమ్మినేని దత్తు టి వరప్రసాద్ రెడ్డి బత్తుల కిషోర్ గాదె నాగేశ్వరరావు చుండు వెంకటరెడ్డి నాయుడు నాగేశ్వరరావు కంతేటి ఫకీరయ్య ఆరేపల్లి జోజి తుమ్మూరు వరప్రసాద్ రెడ్డి రాంబాబు మండల స్థాయి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## ఛలో అసెంబ్లీకి అనుమతులు లేవు : ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఈ నెల 6వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ లు సంఘం వారి సమస్యల పరిష్కారానికి తలపెట్టిన "ఛలో అసెంబ్లీ," అనే కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆసరాగాచేసుకుని, కొన్ని అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున... శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా అనుమతులు లేవన్నారు. గుంటూరు జిల్లా తూళ్లూరు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీసు చట్టం అమలులో వుందని సూచించారు. పోలీస్ వారి ఆదేశాలను ధిక్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# గ్రామ చలో కార్యక్రమంలో అద్వానీ కి భారతరత్న రావడం పట్ల నేతల హర్షం



గుంటూరు మేజర్ న్యూస్: రాష్ట్ర బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన గ్రామ చలో కార్యక్రమం సోమవారం రాష్ట్ర బిజెపి సినియర్ నాయకులు డాక్టర్ కే భగవాన్ దాస్ ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ మండలం వెంగలయపాలెం గ్రామం శ్రీశైలం కాలనీ నందు ఉదయం 10:30 కి జరిగింది ఈ కార్యక్రమమునకు భగవాన్ దాస్ ఆధ్వర్యంలో శేషసాయి ఇంటి దగ్గర జండా పోల్ను ఏర్పాటు చేసి కేంద్రంలో మరొకసారి ఆంధ్రాలో ఒకసారి బిజెపి సర్కార్ రావాలని జెండాను ఈ కార్యక్రమా నికి బాజపా జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర గారు ఎగురవేశారు ఈ కార్యక్రమము లో సీనియర్ నాయకు డు భగవాన్ దాస్ మాట్లాడుతూ తొలి తరం భాజపా సీనియర్ నేత రాజకీయ కురువృద్ధుడు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ కి భారత రత్న రావడం ఆనందదాయకం అని బిజెపి సీనియర్ నాయకుడు ప్రముఖ హెూమియో వైద్యులు కె భగవాన్ దాస్ అన్నారు.ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ యోధుడు అద్వానీ అని.1990 లో రామ జన్మభూమి సాధనకై రథయాత్ర ద్వారా భాజపా కు జవసత్వాలు నింపిన ఘనుడని కొనియాడారు. ప్రధాని మోదీ నాయక త్వంలో భారత ప్రజల ఆకాంక్షలు పరిపూర్ణంగా నెరవేరుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో 'కేంద్రం లో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి 'నినాదంతో పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ఏపీ నాయ కులు అం దరూ హాజరయ్యారు కార్యక్రమంను గూర్చి చంద్ర శేఖర్ గారు వివరించారు ఈ కార్యక్రమం మొత్తం మండల అధ్యక్షులు శ్రీ రాజేష్ గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి పెద్దలు శ్రీ నాగిరెడ్డి గారు శ్రీ శేష సాయి గారు శ్రీ కన్నా రవి దేవరాజు గారు ప్రత్తిపాడు అసెంబ్లీ కన్వీనర్ గారు శ్రీ దర్శనం శ్రీనివాస్ ప్రత్తిపాడు కో కన్వీనర్ గారు శ్రీ ధారా అంబేద్కర్ గారు రాము గారు సునీల్ గారు హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ముస్తఫాని ప్రజలు చీదరించుకుంటున్నారు - మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ టికార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 11వ డివిజన్ ఆనందపేట గొలుసు కొండల్ నగర్ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం జనసేన పార్టీలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ అన్నారు. సోమవారం నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారిన శాసనసభ్యుడు ముస్తఫా తన నటన మాయమాటలతో రెండు పర్యాలుగా గెలిచినా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏ రోజు పనిచేయలేదని తన వ్యక్తిగత ప్రయోజనాల కమిషన్ల కక్కుర్తి పడి దాచుకోవడం దోచుకోవడమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధిని నాశనం చేశాడని ఈరోజు గుంటూరు నగరంలో గంజాయి డ్రెస్ కి కారణం ముస్తఫా కుటుంబం అని తనని గుంటూరు తూర్పు ప్రజల అసహ్యించుకుంటున్నారని సొంత పార్టీలో వారు పార్టీని వీడి టీడీపీలో చేరడంతో అవమానంతో అది భరించలేక ఈరోజు కొత్త నాటకాలకు తెరదీసి తెలుగుదేశం పార్టీకి సంబంధంలేని వారిని తన పార్టీలో చేర్చుకుం టున్నాను అంటూ ఆనందపేటలో కార్యక్రమం నిర్వహించడంతో ఆనందపేట ప్రజలు మనకు సరైన గుణపాఠం చెప్పారని ఇకనైనా ఇలాంటి పనికిమాలిన అబద్ధపు ప్రచారాలు ఆపాలని లేకపోతే ప్రజలు తగిన రీతిలో విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు సయ్యద్ ఉస్మాన్, పఠాన్ జమీర్, ముజీబ్, దేవా, గాలి శంకర్, చిన్న జానీ, ఇలియాజ్, నాగ మల్లిక, సల్మా,జానీ, జిలానీ. తదితరులు పాల్గొన్నారు

# నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 8వ విడతలో మంగళగిరి పట్టణంలోని 18,19, 24 వార్డులకు చెందిన 60 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'చేనేతకు చేయూత' పేరుతో నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాల పంపిణీ చేస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసి, నేతన్నల వెన్ను విరిచేలా తీసుకున్న నిర్ణయాలతో సామాన్య కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న లోకేష్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, లక్ష్మినరసింహా గోల్డ్ స్మిట్ వేల్ఫేర్ సొసైటి అధ్యక్షులు గుంటి నాగరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి సభ్యులు తిరువీధుల బాపణయ్య, గుంటూరు పార్లమెంట్ పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వంగర పెదలక్ష్మయ్య, జంజనం వెంకట సుబ్బారావు, నందం బాబురావు, 19వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు చెల్లూరి వీరవెంకట సత్యనారాయణ, బట్టు వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు బూదాటి శ్రీనివాసరావు, గంజి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు స్వీకరించిన గడ్డం కృష్ణమూర్తి



గుంటూరు, మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కృష్ణమూర్తికి అరుదైన గుర్తింపు లభించింది. తెలుగు పత్రికా రంగంలో నాలుగు దశాబ్దాలుగా ఆయన అందించిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున 'తెలుగు భాషా రత్న జీవన సాఫల్య పురస్కార' అవార్డు వచ్చింది. ఈ మేరకు సోమవారం ఆయన గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జీవన సాఫల్య పురస్కార అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, ఆంధ్రప్రదేశ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వుప్రభుత్వ సలహా సంఘం మాజీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాస్ రావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లా రెవిన్యూ అధికారిణిగా పెద్ది రోజా బాధ్యతలు స్వీకరణ



గుంటూరు, మేజర్ న్యూస్ : బదిలీపై గుంటూరు జిల్లాకు పోస్టింగు చేసిన శ్రీమతి పెద్ది రోజా, జిల్లా రెవెన్యూ అధికారిణి, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా సోమవారం ఉదయం కలక్టరేట్ లోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్ది రోజా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ని గౌరవ సూచకంగా కలసి పుష్పగుచ్చాలు అందించారు.

## కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : నెల 4న బాపట్లలో స్పోర్ట్స్ కరాటే-డో ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే పోటీలకు %చీ=% కరాటే డోజో-పొన్నూరు నుండి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో %ఖ-17,ఖ-14,ఖ%-12 వెయిట్ కేటగిరీ లలో పొన్నూరు కు చెందిన తొండేపు సాయి లోకేష్ ,షేక్ సోహెల్,మహేష్, సాజిద్ హసన్,చరణ్ ధనుంజయ్, రేవంత్, రిషిక్, మానుకొండ యోగేష్, అక్షర,షేక్ మహమ్మద్ ఆదిల్ లు కటా , కుమితే మరియు టీమ్ కటా విభాగాలలో 13 గోల్డ్ మెడల్స్ సాధించారు.దేవరకొండ సాయి సంతోష్ ,సోహైల్, సోఫియా, శ్రీనిధి,గంగోత్రి,లోకేష్,భాను, తొండేపు సాయి లక్ష్మి , పఠాన్ సందాని, రీహాన్ లు సిల్వర్ మెడల్స్ మరియు బ్రాంజ్ మెడల్స్ ను సాధించారు. పొన్నూరు కరాటే మాస్టర్ మస్తాన్ , తల్లిదండ్రులు, ఇతర ప్రముఖులు మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రశంసించారు.

## బొప్పన సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సహాయం



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలంలోని కసుకర్రు గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొప్పన.సుబ్బారావు కుటుంబానికి సోమవారం తెదేపా నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఇటీవలకాలంలో ఆయన పరమపదించారుతెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ,సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ.నరేంద్ర కుమార్ తరుపున, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. ఆకుల సాంబశివరావు , యర్రసాని రామమూర్తి, తోట ప్రసాద్ , ఇక్కుర్తి సాంబశివరావు, వడ్రాణం హరిబాబు, నన్నపనేని ప్రభాకర్ రావు,మండవ గౌతమ్, మాదాల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబురావు, బొర్రు రామారావు.ఆలపర్తి చంద్రమోహన్, చెలమశెట్టి సీతారామయ్య, సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు ఈ కార్యక్రమంలో బొప్పాన చిన్న బాపనయ్య, కురాపాటి శ్రీనువస రావు, యణం వేణు, గూడపాటి కాళేశ్వర రావు,పుప్పాల హరిబాబు,తదితరులు పాల్గొన్నారు..

# పొన్నూరు నూతన తహసీల్దారుగా సూర్యనారాయణ సింగ్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండల నూతన తహసీల్దార్ గా సూర్యనారాయణ సింగ్ సోమవారం కార్యాలయం లో పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం నుంచి బదిలీపై పొన్నూరు వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. తహసిల్దార్ ను కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ సింగ్ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది ప్రజల సహకారంతో పొన్నూరు మండలంలో మెరుగైన సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# ఎన్నికల యుద్ధానికి సిద్ధం : కోట



పొన్నూరు మేజర్ న్యూస్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో పొన్నూరు నియోజకవర్గంలో రూ. 16 వందల కోట్ల నిధులు ఖర్చు చేసి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేశామని వైసిపి నాయకుడు కోట శ్రీనివాసరావు అన్నారు. పొన్నూరు వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నిన రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో పట్టణ వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో విజయ డంకా మోగించబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఏకకాలంలో కొనసాగుతున్నాయని ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవానికి పునాది వేసింది తెదేపానే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం నెహ్రూ నగర్, శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మోహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జయహో బిసి కార్యక్రమంలో భాగంగా గౌడ, వివర్స్, ముదిరాజ్, కృష్ణ బలిజ సామజిక వర్గాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య గారు, తాత జయప్రకాష్ నారాయణ గారు పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలని.. ఆనాడు అన్న నందమూరి తారక రామారావు గారు బీసీలకు ఎన్నో ఉన్నత స్థానాలు కలిపించారని గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరులో జరిగిన నియోజకవర్గస్థాయి బీసీ విభాగ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జయహో బిసి కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందం అబద్దయ్య, తాతా జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నసీర్ మాట్లాడుతూ రాజ్యాధికారం బీసీల హక్కు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు 24 శాతం ఉన్నటువంటి రిజర్వేషన్లు చంద్రబాబు గారు 34 శాతానికి పెంచారని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలకు వెన్నుపోటు పొడుస్తూ రిజర్వేషన్ ని మరలా 24 శాతానికి కుదించి క్షేత్రస్థాయిలో రాజకీయాలలో బీసీలకు ప్రాముఖ్యత తగ్గే విధంగా చేశాడని అన్నారు.

# గ్రామ చలో కార్యక్రమంలో అద్వానీ కి భారతరత్న రావడం పట్ల నేతల హర్షం



గుంటూరు మేజర్ న్యూస్: రాష్ట్ర బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన గ్రామ చలో కార్యక్రమం సోమవారం రాష్ట్ర బిజెపి సినియర్ నాయకులు డాక్టర్ కే భగవాన్ దాస్ ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ మండలం వెంగలయపాలెం గ్రామం శ్రీశైలం కాలనీ నందు ఉదయం 10:30 కి జరిగింది ఈ కార్యక్రమమునకు భగవాన్ దాస్ ఆధ్వర్యంలో శేషసాయి ఇంటి దగ్గర జండా పోల్ను ఏర్పాటు చేసి కేంద్రంలో మరొకసారి ఆంధ్రాలో ఒకసారి బిజెపి సర్కార్ రావాలని జెండాను ఈ కార్యక్రమానికి బాజపా జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర గారు ఎగురవేశారు ఈ కార్యక్రమములో సీనియర్ నాయకుడు భగవాన్ దాస్ మాట్లాడుతూ తొలి తరం భాజపా సీనియర్ నేత రాజకీయ కురువృద్ధుడు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ కి భారతరత్న రావడం ఆనందదాయకం అని బిజెపి సీనియర్ నాయకుడు ప్రముఖ హొమియో వైద్యులు కె భగవాన్ దాస్ అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ యోధుడు అద్వానీ అని. 1990 లో రామ జన్మభూమి సాధనకై రథయాత్ర ద్వారా భాజపా కు జవసత్వాలు నింపిన ఘనుడని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వం లో భారత ప్రజల ఆకాంక్షలు పరిపూర్ణం గా నెరవేరుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 'కేంద్రం లో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి 'నినాదంతో పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ఏపీ నాయకులు అందరూ హాజరయ్యారు కార్యక్రమంను గూర్చి చంద్రశేఖర్ గారు వివరించారు ఈ కార్యక్రమం మొత్తం మండల అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి నాగిరెడ్డి, శేష సాయి, కన్నా రవి దేవరాజు, ప్రత్తిపాడు అసెంబ్లీ కన్వీనర్ దర్శనం శ్రీనివాస్,ప్రత్తిపాడు కో కన్వీనర్ ధారా అంబేద్కర్,, రాము, సునీల్, హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మెగా డీఎస్సీ పేరిట వైసీపీ సర్కార్ యువతను నిలువునా మోసం చేసిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 25 వేలు నుంచి 30 వేలు వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే... కేవలం 6100 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పడం దారుణ మన్నారు. ఎన్నికల వేళ మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా నిరుద్యోగులపై జగన్ సర్కార్ కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాద యాత్రలో, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా వైసీపీ చేసిన మోసాన్ని ఈ సందర్భం గా డీఎస్సీ అభ్యర్థులు నాగబాబు కి వివరించారు. తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడు తూ... "ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో తమ జీవితాలు మారిపోతాయని లక్షలాది మంది నిరుద్యోగులు వైసీపీకి ఓట్లు వేసి గెలిపించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు దాటుతున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయింది. రోజు రోజుకు నిరుద్యోగుల్లో ఆగ్రహజ్వాలలు మిన్నంటు తున్నాయి. ఒక వైపు తల్లిదండ్రులకు భారమవుతు న్నామనే బాధ... మరో వైపు వయోపరిమితి పెరిగిపోతుం దనే ఆందోళన వారిలో కనబడు తోంది. కొంతమంది పొట్టకూటి కోసం దినసరి కూలీలుగా పని చేస్తున్నామని చెప్పడం బాధ కలిగించింది. తల్లిదండ్రులకు భారం కాకూడదని నిరుద్యోగులు కూలీ పనులకు వెళ్లడం దురదృష్టకరం.

**మిగతా జిల్లాల పరిస్థితి ఏంటి?**

రాష్ట్రంలో టెట్ క్వాలిఫై అయినవారు దాదాపు 10 లక్షల మంది వరకు ఉన్నారు. వారందరూ డీఎస్సీ రాయడానికి సిద్ధంగా ఉన్నారు. వారిలో 30వేల మందికి ఉద్యోగాలు వస్తే దాదాపు 30వేల కుటుంబాలు బాగుపడినట్లే. ప్రభుత్వం ఇటీవల 6100 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్లో ఎస్.జి.టి. పోస్టులు 1725 మాత్రమే... అందులో ఒక్క కర్నూలు జిల్లాలోనే 1646 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. మిగతా జిల్లాల్లో అభ్యర్థుల పరిస్థితి ఏంటి..? వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా జనసేన - తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరుగుతుంది" అన్నారు.

**జీవో నెంబర్ 117 రద్దు చేయాలి :** డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులు అంశాలను నాగబాబు ముందు ఉంచారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలో జీవో నెంబర్ 117 రద్దు చేసి ఖాళీ ఉన్న పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన అప్రెంటిషిప్ విధానం వెంటనే రద్దు చేయాలి. ప్రతి జిల్లాలో ఎస్.జి.టి. పోస్టులు కనీసం వెయ్యికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం అవసరం అన్నారు.

# ఓటమి నుంచి జైలు వరకు అన్నింటికీ జగన్ "సిద్ధం"గా ఉండాలి: మన్నవ మోహనకృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికలకు సిద్ధమంటున్న సీఎం జగన్ తర్వాత.. ఓటమి నుంచి జైలు వరకు అన్నింటికీ "సిద్ధం"గా ఉండాల్సిందేనని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను సాగనంపడానికి తాము సిద్ధంగానే ఉన్నామని పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడే ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకే ఓడిపోవడానికి.. తర్వాత పార్టీని మూసేసడానికి కూడా జగన్ సిద్ధంగా ఉండాలన్నారు.ఇప్పుడు చేసుకుంటున్న "సిద్ధం" బ్యానర్లన్నీ అప్పుడు ముఖ్యమంత్రి జగన్ కి బాగా ఉపయోగపడతాయని మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. బాబాయిని చంపించి, తల్లి, చెల్లిని బయటకు గెంటించి, ఇప్పుడు తాను ఒంటరిని అని మొసలి కన్నీళ్లు కార్చుతున్న జగన్ విపరీత ప్రవర్తనను రాష్ట్రం మొత్తం గమనిస్తోందని మన్నవ మోహనకృష్ణ నిప్పులు చెరిగారు. సంక్షేమ పేరిట బటన్ నొక్కి ఒక చేత్తో రూ.10 వేలు ఇచ్చి మరో చేత్తో రూ.లక్ష లాక్కుంటూ బతకలేని స్థితికి పేద కుటుంబాలను తీసుకొచ్చారని విమర్శించారు. అందుకే బటన్ నొక్కి డబ్బులు వేశామని జగన్ చెబుతున్న వర్గాలే ఈవీఎం బటన్ నొక్కి జగన్రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభిమన్యుడిని కాదు అర్జునుడని అని సొంత డబ్బా కొట్టుకుంటున్న జగన్కు ఇన్ని పాపాలు చేశాక అర్జునుడి పదం పలకడానికి కూడా అర్హత లేదన్నారు. స్వతంత్ర భారతంలోని ఏ రాష్ట్రంలో ఏ సీఎం చేయని అరాచకాలు, దుర్మార్గాలు, అక్రమ కేసులు, అధికార మదంతో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు తిరస్కరించారు కాబట్టే ఏలూరు జిల్లాలో జగన్ సభ వెలవెలబోయిందన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సభను మించి నిర్వహించబోతున్నామంటూ ప్రగల్భాలు పలికి నవ్వులపాలయ్యారని అన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సభను వంద ఎకరాల్లో ఏర్పాటు చేస్తే.. వైకాపా సభ కేవలం 10ఎకరాల్లో ఏర్పాటు చేసి ప్రజలను తరలించడానికి తంటాలు పడ్డారని పేర్కొన్నారు. జగన్ సభలకు అధికారులతో జనాన్ని తరలించి, పోలీసులతో బెదిరించి, బామాలి బలవంతంగా కూర్చోబెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. ఓడిపోవడానికి సిద్ధంగా ఉన్నానంటూ ఇప్పటికే అంగీకరించిన జగన్ మళ్లీ నిరాశ, నైరాశ్యంలోనే నోటికొచ్చిందల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తన అవినీతి డబ్బు ఎంత పంచినా వైకాపాకు ఓటేయడానికి ప్రజలు సిద్ధంగా లేరని విషయాన్ని జగన్రెడ్డి తెలుసుకోవాలని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# ఆల్బెండజోల్ మాత్రలు 100% పంపిణీ చేయాలి

## జేసీ రాజకుమారి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9 వ తేదీన ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికి అల్బెండజోల్ మాత్రలు వంద శాతం మ్రింగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ, ఆర్ బి ఎస్ కె కో ఆర్డినేటర్ డా.శ్రావణ బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు స్వాతి, లక్ష్మీ కుమారి, రవీంద్ర రావు లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 9 వ తేదీన అంగన్ వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూల్స్, జూనియర్ కాలేజీ లోని 4,72,534 మంది అల్బెండజోల్ మాత్రలు వంద శాతం తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో రెండు దఫాలుగా నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు మ్రింగిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కూడా వంద శాతం అల్బెండజోల్ మాత్రలు 19 సంవత్సరాల లోపు వారందరికి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో గుర్తించిన 4,72,534 మంది 19 సంవత్సరాల లోపు వారందరికి కూడా వంద శాతం అల్బెండజోల్ మాత్రలు మ్రింగించాలని కోరారు. ఇందుకు సంబంధించి టాస్క్ ఫోర్స్ లోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. అంతకు ముందు ఆర్ బి ఎస్ కె కో ఆర్డినేటర్ డా.శ్రావణ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నులిపురుగుల నిర్మూలన ఆవశ్యకతపై వివరించడం జరిగింది. నులిపురుగుల వల్ల పిల్లల్లో కలిగే దుష్ప్రభావాలలో ముఖ్యంగా రక్తహీనత కలిగి తద్వారా అలసటకు, నిరుత్సాహానికి గురై సరిగా చదువుపై శ్రద్ధ పెట్టలేకపోవడం వంటివి సంభవిస్తాయన్నారు. ఈ అల్బెండజోల్ మాత్రలు ఒకటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను నీటిలో కలిపి త్రాగించాలన్నారు. రెండు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల లోపు వారికి ఒక టాబ్లెట్ ను భోజనానంతరం ఒక గంట తరువాత నమిలి మ్రింగేటట్లు చేయాలని వివరించారు. ఈ సమావేశంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేష్, డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ, పీడీ ఐసీడీఎస్ ఉమాదేవి, ఏడి చేనేత జౌళి శాఖ వనజా తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల కష్టాలు పోవాలంటే.. గుడివాడలో మార్పు తీసుకురావాలి

**టీడీపీ జనసేన కూటమిని గెలిపించుకోవాలని కోరిన వెనిగండ్ల**

**చౌటపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం**

**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజల కష్టాలు పోవాలంటే గుడివాడలో మార్పు తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము సూచించారు. టీడీపీ - జనసేన కూటమి ఆధ్వర్యంలో గుడివాడ గ్రామీణ మండలం చౌటపల్లిలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. ఎమ్మెల్యేగా 20యేళ్లు గుడివాడ నియోజక వర్గానికి కొడాలి నాని ప్రత్యేకంగా చేసిందేమీ లేదన్నారు. గ్రామ గ్రామాన సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. గుడివాడ ప్రజలు మోస పోయింది చాలని, వెనిగండ్ల రామును గెలిపించుకొని మన గుడివాడ అభివృద్ధిని సాధించుకుందామని టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడి వాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, పార్టీ నాయకులు అట్లూరి వెంకటరమణ ప్రసాద్, జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకలపూడి రామ్మోహనరావు, ఉపాధ్యక్షుడు పి.సాయి, పార్టీ నాయకులు ఎలకలేటి వెంకటేశ్వరరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, వర్రె నాగరాజు, నజ్జీర్, బందారు సాయి, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, జనసేన పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజానీకం పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**కంచికచర్ల ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా స్థానిక గొట్టుముక్కల రోడ్డు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తొలత వైసీపీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 ప్యాక్ మేనిఫెస్టో గురించి ఆమె ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. టిడిపి అధికారం లోకి రాగానే ఆడబిడ్డలకు ఉచిత బస్సుప్రయాణంతో పాటు దీపం ప్రతి కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలు చదివితే వారికి నెలకు 1500 చొప్పున విద్యకు ఉచితంగా అందజేయటం జరుగుతుందని ఆమె తెలియజేశారు. రాష్ట్రం లోదురాగతాలను సృష్టిస్తున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రన్నకు పట్టం కట్టాలని సౌమ్య ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, తాడపనేని లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ, గుత్తా రత్నం,ఆర్ఎస్ ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు, కొండ్రులత, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్తా ఓంకార్, గణేష్, సైదులు, సుధాకర్, రమేష్, షేక్ జానీ, బాజీ, మస్తాన్, దుర్గారావు, కొండ్లమోహన్, ఒర్సు రాజేష్, కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అద్నాన్ నయీం అస్మి సోమవారం మొదటిసారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి యొక్క సమస్యలపై ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ప్రజలు తమకు ఎటువంటి సమస్యలున్నా నిర్భయంగా తనకు నేరుగా ఫిర్యాదు అందజేయగలరని, సమస్య ఏదైనా చట్ట పరిధిలో విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు.

# నందివాడలో నాలుగో విడత ఆసరా

**రూ.6కోట్ల78లక్షల, 57వేల,968 ల జంబో చెక్కును ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాని**

**ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న గొప్పవ్యక్తి సీఎం జగన్ : ఎమ్మెల్యే కొడాలి నాని**





**నందివాడ, మేజర్ న్యూస్:** నందివాడ మండలంలో నిర్వహించిన నాలుగవ విడత ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని సోమవారం ప్రారంభించారు. నందివాడ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వేలాదిగా స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమంలో పాల్గొనందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు, పూల వర్షం కురిపిస్తూ మహిళలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకాలు నిర్వహిస్తూ,జగనన్న తెలుపుతూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని 790 గ్రూపు లలోని 7853 అక్క చెల్లెమ్మలకు ఆరు కోట్ల 78 లక్షల,57వేల,968 రూపాయల నాలుగో విడత ఆసరా జంబో చెక్కును, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ నేడు నాలుగో విడత ఆసరా పథకంలో భాగంగా 6వేల 5వందల కోట్ల రూపాయలు మహిలమ్మ తల్లుల ఖాతాలో సీఎం జగన్ ట్రాన్స్ ఫర్ చేశారన్నారు.25వేల 570 కోట్ల అప్పు చెల్లిస్తానని అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వెనకడుగు వేయకుండా ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళల ఖాతాల్లోకి నగదు వేసి సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే నాని కొనియాడారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణాలు మాఫీ చేస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క పైసా కూడా మాఫీ చేయకుండా, ఉన్న సున్నా వడ్డీని, రూపాయికి పెంచి 11 వేల కోట్లు దోచుకున్నాడని నాని విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు 21 వేల కోట్ల అప్పు మాఫీ చేయకుండా, పసుపు కుంకుమ అంటూ 9వేల 300 కోట్లు విదుదల చేసి చంద్రబాబు చేసిన మోసానికి అక్క చెల్లెమ్మలు గట్టి గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చో పెట్టారని నాని ఎద్దేవా చేశారు.

ప్రభుత్వ పాలనను ప్రజల ఇళ్ల వద్దకు చేరువ చేయడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి విద్యా,వైద్యాన్ని పేద కుటుంబాలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కు తుందన్నారు. పైసా ఖర్చు లేకుండా అర్హులందరి సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగన్ సంక్షేమ పాలన చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు మరింత మేలు చేసేలా మంచి మేనిఫెస్టో తో %ఎ% జగన్ ప్రజల ముందుకు వస్తారని, చేసిన మంచిని చూసి ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ఎంపీపీ పేయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గా కుమారి, సర్పంచ్ రత్నకుమారి, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కందుల నాగరాజు, తోట నాగరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, వేలాది స్వయం సహాయక సంఘాల మహిళలు, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ పరిధిలో జరగబోయే "జయహో బీసీ"



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఈ నెల 7వ తేదీన సాయంత్రం 04.00 గంటలకు మచిలీపట్నం టౌన్ పరిధిలో జరగబోయే "జయహో బీసీ" కార్యక్రమానికి మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తరలిరావాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు, తెదేపా బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర.

# నులిపురుగుల నిర్మూలనని పకడ్బందీగా నిర్వహించండి



## 9న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9వ తేదీన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుందని.. ఎక్కువగా అలసిపోతారని, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటివాటితో పాటు బరువు తగ్గుతుందన్నారు. వివిధ శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వివరించారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారినపడకుండా చూడొచ్చన్నారు.

ఈ నెల 9వ తేదీన 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని.. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి, తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా చూడాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (200 మి.గ్రా.), ఆపైన 19 ఏళ్ల వయసు వరకు ఒక మాత్ర (400 మి.గ్రా.) తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 9న మాత్రలు తీసుకోకుండా మిగిలి పోయిన వారికి ఫిబ్రవరి 16వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యా సంస్థల్లో గోడపత్రికల ద్వారా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించి.. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.మాధవి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జి.వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.



## శ్రీ పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ రన్నరప్ రెవెన్యూ జట్టుకు కలెక్టర్ బహుమతి ప్రదానం

**విజయవాడ మేజర్ న్యూస్ :** సిటీకేబుల్ వ్యవస్థాపకులు పొట్లూరి రామకృష్ణ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో రన్నరప్‌గా నిలిచిన రెవెన్యూ జట్టుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ చేతుల మీదుగా సోమవారం బహుమతులు అందజేశారు. గతేడాది డిసెంబర్ నెలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో రెవెన్యూ జట్టు పాల్గొంది. ఫైనల్ మ్యాచ్ లో పోలీస్ జట్టుతో తలపడింది. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు 16 ఓవర్లలో 172 పరుగులు చేయగా.. రెవెన్యూ జట్టు 16 ఓవర్లలో వంద పరుగులు చేసింది. పోలీస్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవగా, రెవెన్యూ జట్టు రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్లో ఎనిమిది వికెట్లు తీసి, 50 పరుగులు చేసిన రెవిన్యూ జట్టు కెప్టెన్ నాగభూషణం మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య హాల్‌లో నేడు బహుమతి ప్రదానం జరిగింది. సిటీకేబుల్ సంస్థ డైరెక్టర్ పొట్లూరి జయంత్, జీ తెలుగు ఏపీ డిస్ట్రిబ్యూషన్ హెడ్ పీ వెంకట్రావు లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ చేతుల మీదుగా రెవెన్యూ జట్టు కెప్టెన్ నాగభూషణం, జట్టు సభ్యులకు రన్నరప్ ట్రోఫీ, నగదు బహుమతిని అందజేశారు. నాగభూషణంకు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ ట్రోఫీని బహుకరించారు. రెవెన్యూ జట్టు సభ్యులను కలెక్టర్, జేసీ అభినందించారు.

## గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ ఉచిత మాక్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజన్ ఫౌండేషన్-విద్యాదర్శిని ఐఏఎస్ అకాడమీ నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ ఉచిత మాక్ టెస్ట్‌లను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, విజన్ ఫౌండేషన్ డైరెక్టర్ జి.విజయ్‌కుమార్ తదితరులతో కలిసి మాక్ టెస్ట్‌ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ విజన్ ఫౌండేషన్ (విద్యాదర్శిని ఐఏఎస్ అకాడమీ) ఆధ్వర్యంలో ఈ నెల 11, 14, 17, 20, 23వ తేదీల్లో మాక్ టెస్ట్‌లు జరగనున్నాయని.. త్వరలో గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో ఈ మాక్‌టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌లో బలాలు బలహీనతలను తెలుసుకోవడంతో పాటు అసలు పరీక్ష రాసేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్ష రాసేందుకు ఈ మాక్‌టెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. ఫౌండేషన్ డైరెక్టర్ జి.విజయ్ కుమార్ మాట్లాడుతూ మాక్‌టెస్ట్‌లు రాయాలనుకునే అభ్యర్థులు 9390 227 500 ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. బెంజ్ సర్కిల్, సాయి టవర్స్‌లోని విజన్ ఫౌండేషన్ కార్యాలయంలో పరీక్షలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం కే పి టి పాలెం లో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పర్యటించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వాన్ని బలపరిచి ఓటు వేయాలని ప్రజలను కోరారు. పొత్తులో భాగంగా తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వస్తే ఇచ్చే పథకాలను ప్రజలకు వివరిస్తూ, నవరత్నాలతో జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా మోసం చేశారో ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం అమలు చేసే పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కొల్లు నీలిమ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు అన్నారు. ప్రజల ఆదాయం మూడో వంతుకు తగ్గింది అన్నారు. వైసీపీ పాలనలో అడ్డగోలుగా అన్ని రకాల చార్జీలను పెంచి వేసి సామాన్య ప్రజలపై పెను భారం మోపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లంకే నారాయణ ప్రసాదు, పోలాటితిప్ప సర్పంచ్ మోక రాజు, క్లస్టర్ ఇంచార్జిలో ఒకపట్ల శ్రీనివాస్, లంకే శేషగిరి, మాజీ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు కోకిలగడ్డ నాగ రమేష్, గ్రామ పార్టీ నాయకులు గొడుగు నాగ పోతురాజు, వల్లభుని వెంకటేశ్వరరావు, గొడుగు నాగరాజు, డివిజన్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసు, తిరుమణినారాయణ, వాటపల్లి రమేష్, చల్లా సీతారామయ్య, లంకే హరికృష్ణ, కొల్లు హేమంత్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నిత్య జీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అవసరమైన ఈ రోజులలో ఇంటింటికి ఇంటర్‌నెట్ అనే బహోత్తర ప్రభుత్వ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు అందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటూ 190 రూపాయలకే వినియోగదారులకు ఇంటర్‌నెట్ ప్యాకేజ్ అందిస్తుందని అంతే కాకుండా ప్రతి గ్రామ పంచాయితీలో ఓ.ఎల్.టి లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్ మేనేజర్ అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన ప్రతి ఆపరేటర్ ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్ ఇంటర్‌నెట్ ప్యాకేజీలను వినియోగదారులకు తెలియచేసి కనెక్షన్ అందించి సంస్థ అభివృద్ధికి సహకరిస్తూ తమ వ్యాపారాభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. 6 నెలల ప్యాకేజీ ఒకే సారి ఎక్టివిటీ చేసుకుంటే ఒక నెల, 12 నెలలు ఒకే సారి ఏక్టివిటీ చేసుకుంటే రెండు నెలలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. సంస్థకు సంబంధించి అన్ని విషయాలను కేబుల్ ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్ ప్రతినిధులు సూర్యతేజ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ సేవ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 4వ సచివాలయ వాలంటరీ పోలిశెట్టి శ్రీలక్ష్మీ మంగళగిరి వెళ్ళి పెంక్షన్ అందచేసి పలువురి మన్ననలు అందుకుంది. అవనిగడ్డ 9వ వార్డుకు చెందిన మునగాల పానకాలరావు అనారోగ్య రీత్య మంగళగిరిలోని కూతురు దగ్గరకు వెళ్ళి ఆరోగ్య పరిస్థితి సరికాకపోవడంతో అక్కడే ఉన్నందున సోమవారం ఉదయం మంగళగిరి వెళ్ళి వాలంటీర్ శ్రీలక్ష్మీ పెంక్షన్ అందచేసి రావడంతో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, మాజీ మండల మహిళా కన్వీనర్ బీసాబత్తిన విజయలక్ష్మీ, ఎం.పి.టి.సి గోళ్ళ కృష్ణ కుమారి లతో పాటు పలువురు అభినందించారు.

## స్పందన అర్జీదారుల పూర్తిస్థాయి సంతృప్తి ప్రధానం

### దరఖాస్తుల పరిష్కారం నాణ్యంగా ఉండాలి

### జిల్లాస్థాయి జేకేసీ-స్పందనకు 160 అర్జీలు: కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని నాణ్యంగా, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి తదితరులతో కలిసి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 160 అర్జీలు రాగా.. వీటిలో రెవెన్యూ-80, పోలీస్-29, పౌర సరఫరాలు-7, ఎంఏయూడీ-5, హౌసింగ్-5, సర్వే అండ్ సెటిల్‌మెంట్-4, డీఆర్‌డీఏ-4, పంచాయతీరాజ్-4, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-3, ఏపీసీపీడీసీఎల్-3 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నందున ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో అర్జీల పరిష్కారంపై దృష్టిసారించాలని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బుసుక తవ్వకాల్లో నడకుదురు ఇసుక రేవు వద్ద ఉద్రిక్తత



## తవ్వుతామని ఒక వర్గం వద్దని మరొక వర్గం వాగ్వివాదం

## తహసీల్దార్ సుమతి రంగ ప్రవేశం

## నేడు ఇరు పార్టీల సమక్షంలో డాక్యుమెంట్లు పరిశీలన

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కృష్ణానది రేవు నుంచి బుసక తరలింపు విషయంలో రెండు గ్రామాలకు చెందిన ప్రజల మధ్య సోమవారం వివాదం చోటుచేసు కుంది. చల్లపల్లి మండల పరిధిలోని పాగోలు గ్రామానికి చెందిన జగనన్న లే అవుట్లకు గత మూడు రోజుల నుంచి నడకుదురు ఇసుక రేవులో క్రేన్లతో తవ్వి వాహనాలతో బుసక తరలించకపోతున్నారు. అనుమతులు లేకుండా భారీ క్రేన్లు పెద్ద పెద్ద వాహనాలతో ఇసుక తరలించుకుపోతున్నారని నడకుదురు గ్రామస్తులు, రైతులు ఆదివారం తవ్వకాలను అడ్డుకున్నారు. మా గ్రామం నుంచి బుసుక తరలించకపోతే సహించేది లేదని తెగేసి చెప్పారు. బుసక తవ్వకాలు వల్ల పంట పొలాలు పాడైపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ బుసక తవ్వకాలకు బ్రేక్ పడింది. అయితే తాజాగా సోమవారం పాగోలు గ్రామానికి చెందిన కొందరు నటకుదురు ఇసుక రేవుకు వెళ్లి మరల బుసక తరలింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న నడకుదురు గ్రామస్తులు, రైతులు తవ్వకం జరుపుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి అడ్డుకున్నారు. దీంతో ఇరు ప్రాంతాలకు చెందిన ప్రజల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బుసక తవ్వవద్దని నడకుదురు గ్రామస్తులు.. తవ్వుతామని పాగోలు గ్రామస్తులు భీష్మించుకు కూర్చోవడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. దీంతో చల్లపల్లి తహసీల్దార్ బి.సుమతి, ఘంటసాల ఎస్సై ప్రతాప రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారి వాదనలు విన్నారు. ఈ ప్రాంతంలో పంట పొలాలకు దగ్గర్లో బుసక తవ్వకాలు చేపట్టటం వల్ల వరదల సమయంలో భూమి కోత ఎక్కువగా జరగటం వల్ల పంట పొలాలు నదీ గర్భంలో కలిసిపోతున్నాయని నడకుదురు వాసులు వివరించారు. పోటు సమయాల్లో సముద్రం వైపు నుంచి వస్తున్న ఉప్పునీరు పంట పొలాల్లోకి ప్రవేశించడం ద్వారా భూములు పాడైపోతున్నాయని రైతులు తాసిల్దారు ఎదుట వాపోయారు. ఈ ప్రాంతం సి ఆర్ జెడ్ పరిధిలో ఉండటం వల్ల ఇక్కడ బుసక తవ్వకాలు నిషేధించారని తాసిల్దారుకు వివరించారు. అయితే ఈ ప్రాంతం నుంచే తమకు బుసకతవ్వుకునేందుకు అనుమతులు ఇచ్చారంటూ పాగోలు వాసులు తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం తహసిల్దార్ సుజాత మాట్లాడుతూ ఇరు ప్రాంతాల వారు వారి వద్దనున్న డాక్యుమెంట్లు తీసుకుని ఆఫీసుకు రావాలని సూచించారు. సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం ఈ ప్రాంతంలో బుసక తవ్వాలా.. వద్దా... అనేది నిర్ణయిస్తామని తహసిల్దార్ సుమతి స్పష్టం చేశారు.



## మూడవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**నందిగామ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** పట్టణంలోని మూడవ వార్డులో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పథకాలు తెలిపే కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి వార్డు ఇన్చార్జి షేక్ ఇమామ్ జానీ, షేక్ రహీం, షేక్ హనీఫ్, షేక్ నన్న బుజ్జి, షేక్ సత్తార్, షేక్ హుస్సేన్ షా, షేక్ జానీ, షేక్ అజీజ్, అతిథులుగా కాసర్ల లక్ష్మీనారాయణ, మనుబోతుశ్రీరాం, షేక్ ఖాజా, రబ్బాని, షేక్ ఉద్దండు, రంగిశెట్టి హుస్సేన్ రావు పాల్గొన్నారు.

## కర్రసాములో చల్లపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినికి బంగారు పతకం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా నిర్వహించిన కర్ర సాము పోటీల్లో చల్లపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని వేరువేరు విభాగాల్లో బంగారు, సిల్వర్ పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ డి.సురేష్ తెలిపారు. ఈనెల నాలుగో తేదీన నెల్లూరులో నిర్వహించిన ఫస్ట్ సౌత్ ఇండియా కర్ర సాము ఛాంపియన్షిప్ 2023-24 పోటీలకు శ్రీ చైతన్య స్కూల్ నుంచి నాలుగవ తరగతి చదువుతున్న మోటుపల్లి మనోజ్ఞ మాన్వి పాల్గొనట్లు తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో జరిగిన 'స్టిక్ ఫైట్'లో మనోజ్ఞ మాన్వి విజేతగా నిలిచి బంగారు పతకం సాధించగా 'స్టిక్ కట్'లో సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ఞ మాన్విను శ్రీ చైతన్య స్కూల్ ఏ.జి.ఎం. మద్దినేని మురళీకృష్ణ, రీజనల్ ఇంచార్జ్ జె.రాజేష్ బాబు, ప్రిన్సిపల్ డి.సురేష్, కోచ్ కె.వి.సుబ్బారావు, జాను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా రీజినల్ ఇన్చార్జి రాజేష్ మాట్లాడుతూ విద్యతో పాటుగా విద్యార్థుల అభిరుచిని బట్టి వివిధ రంగాలలో వారిని ప్రోత్సహిస్తూ వారి విజయానికి పునాదులు వేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి తల్లిదండ్రులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌కు సన్మానం

**గన్నవరం , ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తోట కరుణా వెంకయ్యను సత్కరించిన కాపు ఐక్య సమ్మేళనం నాయకులు. సోమవారం తోట కరుణా వెంకయ్య నివాసంలో గన్నవరం నియోజకవర్గ కాపు ఐక్య సమ్మేళనం ఉపాధ్యక్షులు అల్లంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాపు ఐక్య సమ్మేళనం నాయకులు దుశాలవాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మృతి చెందిన యువకుల కుటుంబాలను పరామర్శించిన టీడీపీ నాయకులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ బస్టాండుకు సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలను ప్రభుత్వ ఆసుపత్రి వద్ద టీడీపీ నాయకులు పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము స్పందించి మృతి చెందిన యువకుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 50 వేలు తన సొంత నిధుల సహాయంగా ప్రకటించారు. మృతిచెందిన యువకుల కుటుంబాలను పరామర్శించిన వారిలో టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నందివాడ తహసీల్దార్‌గా జి.విజయ్ కుమార్ రాజు



నందివాడ, మేజర్ న్యూస్: నూతన తహసీల్దార్‌గా జి.విజయ్ కుమార్ రాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వీరు పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు మండలం తహసీల్దార్ గా పనిచేశారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా నందివాడ మండలానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## గుడివాడలో రోడ్డు ప్రమాదం

### స్పాట్లోనే ముగ్గురు యువకులు మృతి









**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడలో సోమ వారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు వెనుకనుంచి ఢీ కొట్టడంతో సంఘటన స్థలంలోనే ముగ్గురు యువకులు మృత్యు ఒడికి చేరారు. బస్టాండుకు సమీపంలోని ఈవీఆర్ ఆసుపత్రికి ఎదురుగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గీతాభవనం రోడ్డు నుంచి యాక్టివాపై ముగ్గురు యువకులు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో కైకలూరు వైపు నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు యువకుల యాక్టివాను వెనుకనుంచి ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లింది. మోపెడ్ తో పాటూ ముగ్గురు యువకులూ సుమారు 10మీటర్ల మేరా బస్సుకింద ఈడ్చుకొని వెళ్లడంతో శరీర భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ సంఘటన అక్కడ ఉన్న ప్రతీ ఒక్కరినీ కలచివేసింది. ఈ ప్రమాదంలో సోహెల్ (24), సాయి (23), హర్ష(23) అనే ముగ్గురు యువకులు ఘటన స్థలంలోనే మరణించారు. మృతులు ముబారక్ సెంటర్, కాకర్ల విధికి చెందిన యువకులుగా పోలీసులు గుర్తించారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణం మారు మోగుతుంది. ఈ విషయమై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎంజగన్ ఎవరి తోక పట్టుకొని తిరగాల్సిన అవసరం లేదు



**నందివాడ, మేజర్ న్యూస్:** నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని సోమవారం ప్రారంభించారు. తొలుత ఇలపర్రు పొలిమేరల్లో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సిపి నేతలు, గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. పార్టీ నేతలతో కలిసి లక్ష్మీనరసింహపురం గ్రామ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను కొడాలి నాని ఆవిష్కరించి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే నానికు మహిళలు మంగళహారతులిస్తు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. నాకు ఎవరితో పొత్తులు అవసరం లేదు, మీకు..మీ పిల్లలకు....మీ కుటుంబానికి మంచి చేశానని భావిస్తే నన్ను దీవించండి అని దెందులూరు సిద్ధం సభ సాక్షిగా సీఎం జగన్ ప్రకటించారన్నారు. ప్రజల అవసరాల కోసం మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రభుత్వ వ్యవస్థలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్ దేనని కొనియాడారు. మారుమూల గ్రామమైన లక్ష్మీనరసింహపురంలో మహిలమ్మ తల్లుల ఖాతాల్లో వివిధ పథకాల రూపేనా ఇప్పటివరకు 14 కోట్లు జమ అయ్యాయని ఎమ్మెల్యే నాని తెలియచేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, మౌలిక వసతులు, పథకాల రూపేనా 2వేల 6వందల మంది ఉన్న ఒక్క ఇలపర్రు పంచాయతీ పరిధిలో 27కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తే, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల శ్రేయస్సుకు జగన్ ఎంత చేశారో చెప్పనవసరం లేదని నాని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ఆశీస్సులు, దీవెనలు సీఎం జగన్ పై ఉంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తిరిగి సీఎంగా జగన్ ను గెలిపించాలని ప్రజానీకానికి ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ఎంపీపీ పేయ్యల ఆదాం, జడ్పీటీసీ కందుల దుర్గా కుమారి, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, ఇలపర్రు సర్పంచ్ నత్తా మరియమ్మ, వైస్ సర్పంచ్ సిహెచ్ పెద్దిరాజు, ఎంపీటీసీ రంగమ్మ, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చింతాడ నాగూర్, వైఎస్ఆర్సిపి నాయకులు తమ్మినేని రోమేశ్వరరావు, కందుల నాగరాజు, తోట నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎం.సత్యనారాయణ, ధనుంజయ, ఇలపర్రు అబ్రహం,పండు,పలు ప్రభుత్వ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.